




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 137 | ది.3-8-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## మిస్ యూనివర్స్- ఇండియాకు ఏపీ నుంచి అర్హత సాధించిన కుప్పం యువతికి సీఎం అభినందన



**అమరావతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మిస్ యూనివర్స్-ఇండియాకు ఏపీ నుండి అర్హత సాధించిన చందన జయరాం అనే యువతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శుక్రవారం సచివాలయంలో కలి శారు. కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, ఎం.కె.పురంనకు చెందిన చందనా జయరాం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన పోటీల్లో మిస్ యూనివర్స్ ఇండియాకు రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. ముంబైలో జరిగే మిస్ యూనివర్స్ ఇండియా పోటీల్లో ఏపీ నుండి చందనా పాల్గొనున్నారు. కుప్పం నుంచి చందనా జయరాం మిస్ యూనివర్స్-ఇండియా పోటీలకు అర్హత సాధించడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

# గత ప్రభుత్వ అక్రమాలపై సీఐడీ విచారణ

● ప్రజలు ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం రాష్ట్రంలో కనిపించడానికి వీలు లేదు ● మద్యం రేట్లు విచ్చలవిడిగా పెంచి పేద వాడిని దోచుకున్న గత ప్రభుత్వ విధానానికి స్వస్తి ● సమగ్ర అధ్యయనం తర్వాత కొత్త ఎక్సైజ్ పాలసీ :- సీఎం చంద్రబాబు నాయుడు ● ఎక్సైజ్ శాఖపై సీఎం సమీక్ష



**అమరావతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఐడీతో దర్యాప్తు జరిపిస్తామని సీఎం చంద్రబాబు నాయడు మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్నకారణంగా గత 5 ఏళ్లలో జరిగిన లావాదేవీలపై అన్ని ఫైళ్లు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఊహించని స్థాయిలో 5 ఏళ్లలో మద్యంలో అక్రమాలు జరిగాయని...దీనిపై అన్ని లావాదేవీలు సీఐడీకి అందించాలన్నారు. ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు నాణ్యత లేని మద్యం ఏపీలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. మద్యం సేవించేవారితో మాన్పించడం సాధ్యం కాకపోయినప్పటికీ...తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే నాణ్యత మద్యం లేకుండా చేస్తే కొంత వరకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుందని అన్నారు. నాటి మద్యం ధరలు భరించలేక చాలా మంది గంజాయి, కల్తీ మద్యం, నాటుసారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారని అన్నారు. ఇష్టారీతిన పెంచిన ధరలు పేదల జీవితాలను మరింత నాశనం చేశాయని...ఆ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. తమకు వచ్చిన ఆదాయాన్నంతా పేదలు మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. దీనివల్ల వారి కుటుంబాల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. రేట్లు పెంచి పేదవాడిని దోచుకున్న విధానానికి స్వస్తి పలకాల్సిందేనని స్పష్టం చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం రూపొందించాలని ఆదేశించారు. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త మద్యం విధానంపై వచ్చే ప్రతిపాదనలపై కేబినెట్ లో చర్చిస్తామన్నారు. పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని, గంజాయి విషయంలో కూడా ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. మద్యం విధానం ఆదాయం కోణంలో కాకుండా....అవకతవకలకు అవకాశం లేని విధంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# నేను సైతం అవయవ దానానికి సిద్ధం

● అవయవ దానంపై విస్తృత ప్రచారాన్ని కల్పించాలి ● ప్రజల్లో అపోహల్ని తొలగించాలి ● అంత్యక్రియల ఖర్చుగా రూ.10 వేలు ప్రభుత్వ సాయం ● రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**విజయవాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తన అవయవాలను దానం చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభా వేదిక సాక్షి గా ప్రకటించారు. అంగీకార పత్రంలో సంతకం చేయడంతో పాటు ప్రతిజ్ఞ కూడా చేశారు. అవయవ దానం చేస్తున్నట్లు సభా వేదిక పైనుండి మంత్రి వెల్లడించడంతో అందరూ లేచి నిలబడి కరతాళ ధ్వనులతో తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. అవయవదానంపై గ్రామ స్థాయి నుంచి ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని మరింత చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ఏపీ జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదానం దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడలోని పాత ప్రభుత్వం ఆసుపత్రి నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డీఎంఈ ఎస్‌వీఎస్‌ఎల్ నరసింహం, ఏపీ జీవన్‌ధాన్ పథకం రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవయవ దానం అవగాహనా. సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రాంబాబు అవయవ దానం అవశ్యకత, ఇతర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ అవయవదానంపై ప్రజల్లో అవగాహన తక్కువుగా ఉందని, చాలా మంది రోగులు సకాలంలో అవయవాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారని, దీనికి ప్రధానంగా ప్రజల్లో అవగాహన లేకపోవడమే కారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అవయవదానం చేసిన వ్యక్తుల కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల కింద రూ.10వేల రూపాయలు అందించాలని ఆయా రాష్ట్రాలకు సూచించిందని, దీనిని ఇక నుంచి అమలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పిస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మరింత ప్రచారం చేయాలన్నారు. ఇటీవల కాలంలో పలు ప్రమాదాల కారణంగా బ్రెయిన్‌డెడ్ అయిన వారి అవయవాల్ని దానం చేసిన కుటుంబ సభ్యులను మంత్రి సత్యకుమార్ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. జీవన్‌ధాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు, డిఎంఇ డాక్టర్ డిఎస్వియల్ నరసింహం, జిజిహెచ్ విజయవాడ, గుంటూరు సూపరింటెండెంట్లు డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, డాక్టర్ వై.కిరణ్ కుమార్, విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

# జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు

## అన్వేషణ, అభివృద్ధి పై కీలక త్రైపాక్షిక ఒప్పందం

● గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు చేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎన్జీసీ డైరెక్టర్ సుష్మా రావత్ , తెలంగాణ రెడ్కో జీఎం సత్య వరప్రసాద్ ● దేశంలో అతి పెద్ద జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి క్షేత్రంగా మారనున్న మణుగూరు ● ఇప్పటికే సింగరేణి 20 కిలోవాట్ పైలట్ ప్రాజెక్టు విజయవంతం




**హైదరాబాద్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మణుగూరుకు సమీపంలోని పగిడేరు వద్ద భూగర్భంలో విస్తారంగా ఉన్న భూతాప (జియో థర్మల్) క్షేత్రం అన్వేషణ, అభివృద్ధిపై సింగరేణి కాలరీస్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్ జీసీ), తెలంగాణ రిన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్(తెలంగాణ రెడ్కో) మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్, ఓ ఎన్ జీ సీ డైరెక్టర్ (ఎక్స్ ప్లోరేషన్) సుష్మా రావత్, తెలంగాణ రెడ్కో జీఎం సత్య వరప్రసాద్లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ మణుగూరులో 122 మెగావాట్ల జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అవకాశం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సింగరేణి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం దిశగా ముందుకు వెళ్తోందని తెలిపారు. ఇప్పుడు అన్ని సంస్థలు కూడా వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తూ ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే మణుగూరులో జియో థర్మల్ క్షేత్ర అన్వేషణ లో ఓ ఎన్ జీ సీ, తెలంగాణ రెడ్కోతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఓ ఎన్ జీ సీ డైరెక్టర్ శ్రీమతి సుష్మా రావత్ మాట్లాడుతూ.. దేశంలో అతి పెద్ద జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు మారుతుందని పేర్కొన్నారు. ఇక్కడ జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి పూర్తి అనువైన వాతావరణం ఉందని, మరింత అన్వేషణ జరిగితే జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తే కాకుండా హీలియం వెలికితీసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే సింగరేణి, తెలంగాణ రెడ్కో సహకారంతో క్షేత్ర స్థాయి సర్వేలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రెడ్కో జీఎం శ్రీ సత్య వర ప్రసాద్ మాట్లాడుతూ.. క్లీన్ ఎనర్జీ ప్రోత్సాహం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మణుగూరులో చేపట్టిన ఈ ప్రాజెక్టు విజయవంతం అయితే దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం ప్రతిపాదిత గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లో కేంద్ర ప్రభుత్వ మహా రత్న సంస్థ అయిన ఓ ఎన్ జీ సీ వారు మణుగూరు ప్రాంతంలో జియో థర్మల్ విస్తరించి ఉన్న భూ అంతర్భాగంలో పరిశీలన, అన్వేషణ జరపడంతో పాటు, ఈ ప్రాంతంలో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కేంద్రాల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేసి నివేదికను సమర్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర అటవీ శాఖ సహకారం కోరుతూ ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ రెడ్కో నోడల్ సంస్థగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతు లు పొందడానికి సహకారం అందిస్తుంది. సింగరేణి సంస్థ లాజిస్టికల్ సహకారం అందిస్తుంది. ఓ ఎన్ జీ సీ గత కొన్నేళ్లుగా మణుగూరులో చేస్తున్న అధ్యయనానికి సింగరేణి సహకరిస్తూ వస్తోంది. మణుగూరు ఏరియాలో ఇప్పటికే భూగర్భం నుండి ఉబికి వచ్చే వేడి నీటి తో విద్యుత్ ఉత్పాదన కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారంతో సింగరేణి సంస్థ ప్రయోగాత్మకంగా 20 కిలోవాట్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఈ ప్రాంతంలో జియోథర్మల్ విద్యుత్ ఉత్పదనకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశంలో జియోథర్మల్ లో మణుగూరుకు అవకాశాలు ఎక్కువ ఈ సందర్భంగా మణుగూరు ప్రాంతంలో ఉన్న జియో థర్మల్ పై అధికారులు వివరిస్తూ దేశంలో ప్రధానంగా 10 భూతాప ప్రాంతాల్లో 381 భూతాప ప్రదేశాలను గుర్తించగా వీటిలో మణుగూరు భూతాప క్షేత్రం అత్యంత ఆశాజనకమైన, తగిన భూతాప సామర్థ్యం కలిగిన ప్రాంతంగా ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు.

# 2015లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే సీఆర్డీయే పరిధి : సీఎం నారా చంద్రబాబు



**అమరావతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** 2015లో ఇచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8,352 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే సీఆర్డీయే ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో గుర్తించిన విస్తీర్ణం ప్రకారమే సీఆర్డీఏ పరిధి కొనసాగుతుందని పేర్కొన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 12 అంశాలపై సీఎం చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలి అనే అంశంపైనా చర్చించారు. సంపద సృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చేవారికే భూ కేటాయింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పున:సమీక్షించి ఆసక్తి చూపే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. అమరావతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు ఎటువంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలి అనే అంశంపైనా సీఎం చర్చించారు. దేశంలో టాప్ 10 కాలేజ్ లు, టాప్ 10 స్కూల్స్, టాప్ 10 ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపిన పలు గ్రామాలను మళ్లీ రాజధాని పరిధిలోకి తీసుకురావాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణపై ముందుకెళ్లాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చే కౌలును మరో ఐదేళ్ల పొడిగించాలని నిర్ణయించారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి

● రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి , రవాణా సాధించాలి ● రోజుకు 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి ● ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం




**హైదరాబాద్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు తగినంత బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెలలో రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఏరియా జీఎంలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో 21.65 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాల్సి ఉండగా.. 20.94 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. జులై నెలలో కురిసిన వర్షాల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రతీ రోజూ విలువైనదని.. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా జరిగేలా చూడాలని కోరారు. అలాగే 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు. ప్రస్తుతం అడపా దడపా వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటకం అయినప్పటికీ గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం లేకుండా చూడాలన్నారు. ఒక వైపు వర్షాకాలంలో కలిగిన లోటును భర్తీ చేసుకుంటూ ఈ నెలలో ఇచ్చిన లక్ష్యాలను కూడా దాటి ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించొద్దని సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. భూ గర్భ గనుల్లో, అలాగే ఉపరితల గనుల్లోని పని ప్రదేశాల్లో అధికారులు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించాలని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు కూడా రక్షణ సూత్రాలను పాటించాలని, స్వీయ రక్షణను మరవొద్దని, రక్షణ లేని పని ప్రదేశాలను గుర్తిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సి పి పి) జక్కం రమేశ్, జీఎం(సేఫ్టీ) శ్రీ సుభానీ, జీఎం(ఎంపీ) సుబ్బారావు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైయస్సార్‌సీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ

● ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ● ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ నాయకుల సమావేశంలో నిర్ణయం ● ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై నాయకుల అభిప్రాయాలు తెలుసుకున్న వైయస్ జగన్. ● అనంతరం బొత్సను ఎంపిక చేసిన వైయస్ జగన్.



**తాడేపల్లి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైయస్సార్‌సీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేశారు. క్యాంప్ ఆఫీస్‌లో ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులతో సమావేశమైన వైయస్ జగన్, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై వారితో మాట్లాడారు. అనంతరం బొత్స సత్యనారాయణను ఖరారు చేశారు. విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన వారితో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నిక అంశంపై చర్చించారు. విశాఖ జిల్లా స్థానిక సంస్థల్లో వైయస్సార్‌సీపీకి భారీ మెజార్టీ ఉన్న నేపథ్యంలో సహజంగా టీడీపీ పోటీకి పెట్టకూడదని, కాని చంద్రబాబు ఏరోజూ నైతిక విలువలు పాటించే వ్యక్తి కాదని వైయస్ జగన్ అన్నారు. రకరకాల ప్రలోభాలు, బెదిరింపులతో అడ్డగోలుగా గెలవడానికి ప్రయత్నిస్తారన్నారు. కుయుక్తులు, కుట్రలు అనేవి చంద్రబాబు నైజం అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ ఉన్నిక జరగబోతోందని, అందుకే పార్టీలో అందరు నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఆ తర్వాత ఒక్కొక్కరి నుంచి వైయస్ జగన్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత బొత్స సత్యనారాయణను ఎంపిక చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలని వైయస్ జగన్ కోరారు. సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని నిర్దేశించారు. అధికార పార్టీ నుంచి బెదిరింపులు ఉంటాయని, వాటిని ధీటుగా ఎదుర్కొనేలా అందరూ కలిసి ముందుకు సాగాలని అన్నారు.

# ఈనెల 5,6 తేదీల్లో జరిగే కలక్టర్ల సమావేశంపై సిఎస్ వీడియో సమావేశం

**అమరావతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఈనెల 5,6తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో జరుగనున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులతో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను శాఖల వారీగా సమీక్షించారు. రానున్న 100 రోజుల కార్యాచరణపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసే విధంగా ప్రజెంటేషన్ ఉండాలని కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయలేదు - కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్



**గన్నవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసారు అంటూ వార్తలు వస్తున్నాయి. హైదరబాద్ నుండి గన్నవరంలోని తన ఇంటికి వచ్చిన వంశీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వార్తలు రావడంతో అలాంటిది ఏం లేదు కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్ మీడియాకు తెలిపారు. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వంశీ అనుచరులను ఇద్దరిని అరెస్ట్ చేయునట్లు ఎస్పీ తెలిపారు. వంశీ అనుచరులైన రమేష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కోర్టు విధించింది. ఇక మరో అనుచరుడు రౌడీ షీటర్ యూసఫ్ పఠాన్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేసారు. అతడిని రేపు కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం వల్లభనేని వంశీ హైదరాబాద్ లో ఉన్నాడా లేదా ఆంధ్రాలో ఉన్నాడా అనే సమాచారం పోలీసుల వద్ద లేనట్టు తెలుస్తుంది.

## వార్తాప్రభ - పంచాంగం

**3-8-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చతుర్దశి ప.3.51 వరకు

నక్షత్రం : పునర్వసు ప.10.59 వరకు

వర్జ్యం : రా. 8.28 - 10.10 వరకు

దుర్ముహూర్తం : ఉ.5.45 నుండి 7.27 వరకు

రాహుకాలం : ప.8.57 - 10.33 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.45కి

సూర్యాస్తమయం : 6.33కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాల ను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెండింగులో ఉన్న కొన్ని పనులు ఈ సాయంత్రం పూర్తి చేసే అవకాశం ఉంది. మీ వ్యాపారంలో చేదును తీపిగా మార్చే కళను నేర్చుకోవాలి. అప్పుడే మీ వ్యాపార వేగాన్ని పెంచుకోగలరు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా ప్రశాంతంగా గడుపుతారు. రాజకీయ రంగంలో ఉండే వారు చేసే ప్రయత్నాలన్నింట్లో మంచి విజయం సాధిస్తారు. కొత్త ఒప్పందాల ద్వారా పదవులు, ప్రతిష్టలు పెరుగుతాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ విలువైన వస్తువులు దొంగిలించబడే అవకాశం ఉంటుంది. మీ పిల్లలు ఏదైనా పోటీ పరీక్షల్లో విజయం సాధించొచ్చు. ఈ రాత్రి మీరు కొన్ని శుభ కార్యాలలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్థిర, చర ఆస్తులను పెంచుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు. జీవనోపాధి విషయంలో కూడా మీకు పురోగతి లభిస్తుంది. సమాజంలో మీకు గౌరవ, మర్యాదలు పెరుగుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితుల సలహాతో వ్యాపారంలో మంచి లాభాలను పొందుతారు. మీ మాటతీరులో మాధుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. ఉద్యోగులు ఈరోజు ప్రమోషన్ కూడా పొందొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు తాము చేసే ప్రయత్నాల్లో మంచి విజయాలు సాధిస్తారు. వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. మీ ఆర్థిక పరిస్థితి కూడా బలంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో కుటుంబ సభ్యులందరిలో ఆనందం పెరుగుతుంది. చాలా రోజులుగా ఉన్న ఆర్థిక సమస్యకు ఈరోజు పరిష్కారం లభిస్తుంది. మీ కుటుంబాన్ని సమీపంలోని లేదా చాలా దూరం పర్యటనకు తీసుకెళ్లొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పని విషయంలో కొంత గందరగోళం ఉండొచ్చు. ఈరోజు శ్రామిక వ్యక్తుల పనిలో పెరుగుదల ఉండొచ్చు. కానీ చింతించకండి ఎందుకంటే కష్టపడి, నిజాయితీతో వారు సాయంత్రం నాటికి అన్ని పనులను పూర్తి చేస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వారు మీ వెంటే ఉండే మీకు వెన్నుపోటు పొడిచే అవకాశం ఉంటుంది. ఈరోజు సాయంత్రం నుండి రాత్రి వరకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం మీకు లభిస్తుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో విజయవంతంగా గడుపుతారు. ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాలను పొందుతారు. జీవనోపాధి రంగంలో కొనసాగిస్తున్న ప్రయత్నాలలో కూడా విజయం సాధిస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఆరోగ్య పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురుకావొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మీ ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించాలి. మీరు సంయమనం, వివేకం చూపకపోతే, ఈరోజు మీకు సన్నిహితంగా ఉన్న వారితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సాయంత్రం మీ విలువైన వస్తువులు దొంగిలించబడొచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండండి. మీ బంధువులతో లావాదేవీల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.

## తల్లిపాలు అవగాహన అవసరం



**రాజాం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తల్లిపాలు అవగాహన అవసరం అని రాజాం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ చౌదరి సన్యాసమ్మ అన్నారు. శుక్రవారం రాజాం పట్టణంలో మల్లికార్జున కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వలన ఉపయోగాలు. మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణాహారమని, తల్లిపాలు శిశువుకు న్యూమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షిస్తుందని, పిల్లల మేధస్సు మెరుగు పడుతుందని, తల్లి బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతు ందని అన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం వచ్చే అవకాశాలు తక్కువ అని, తల్లి పాలిచ్చే తల్లుల్లో రొమ్ము, గర్భాశయం, అండాశయ కేన్సర్ ప్రమాదం తక్కువని, పిల్లల మరణాలు తగ్గడల ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం శ్రీదేవి, విజయ్ కుమారి, ఏ రమాదేవి, ఆశా వర్కర్ ఇందిర, ఆయాలు రవణమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించారు.

## శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ధర్మచక్రం చిత్రం



**విజయవాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ప్రజలను ఒక్క ఛాన్స్ ఇచ్చిన తప్పుకి జరిగిన పరిహారమే ధర్మచక్రం చిత్రమని దర్శకుడు పసుపులేటి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం విజయవాడ లోని వై. ఎస్. ఆర్. కాలనీలో చిత్ర షూటింగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. ఒక సామాన్యుడు అసామా న్యుడుగా ఎలా మారాడు, రాముడు ఏమి తప్పు చేసా డని అరణ్యవాసం చేసాడని అన్నారు. హరిచ్చేంద్రుడు ఏమిచేసాడని కాటికి కాపలాదారుడిగా మారడని అన్నారు.నారా చంద్రుడు ఏమి తప్పు చేసాడని 53 రోజులు జైలు పాలవ్వడమే ఈ చిత్ర సారాంశమని అన్నారు. గత 20 రోజులుగారాజధాని అమరావతి ప్రాంతంలో షూటింగ్ జరుపుకుంటుందని అన్నారు. కొణిదల ఆర్ట్స్ సమర్పణలో మనోహర నాయుడు నిర్మాణంలో వి.ఆర్.పి. క్రియేషన్స్ పతాకం పై నిర్మిస్తున్న చిత్రంలో అరుణ్ విజయ్, ధనుంజయ, కళ్యాణి, కావ్య, పందిరి కృష్ణ, అజయ్ నారగాని, భాను తదితర తారాగణం నటించగా ఎడిటర్ నందమూరి హరి, సంగీతం శంకరమహాదేవ్, డిజైన్ వెంకట్, పోస్ట్ ప్రొడక్షన్ చెన్నై లు నిర్వహించారన్నారు.

## తిరుమలయ్యకు నివాళులు అర్పించిన తెదేపా నాయకులు



**గిద్దలూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె గ్రామంలో బండా తిరుమలయ్య మృతి పట్ల చింతిస్తూ వారి భౌతిక కాయానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.. వారితో పాటు మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి మరియు స్థానిక నాయకులు పాముల వెంకట రమణ తదితరులు నివాళులు అర్పించారు.


పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388

విజయ మిల్క్ పార్లర్

కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1



మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.

డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

VIJAYA Simply the Best


## శస్త్రచికిత్స కేంద్రానికి తెరలు వితరణ



**కాకినాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్ కి 120 మీటర్లు తెరలు వితరణ చేశారు. రాజమండ్రి వాస్తవ్యులు బోయిడు ఉమ్మాన రాజు నాయుడు (అర్థోపెడిక్ హెచ్ఓడి డా.ఎం.పి.ఆర్.విఠల్ చిన్ననాటి సహాధ్యాయి)హాస్పిటల్ వినియోగ నిమిత్తం విరాళంగా ఇవ్వడం జరిగింది.జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి చేతులమీదుగా ఆసుపత్రికి అందించారు. కార్యక్రమంలో పలువురు అర్థో వైద్య విద్యార్థులు,అర్థో విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృత తుల్యం : సీడీపీఓ భాగ్య రేఖ



**చందర్లపాడు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తల్లిపాలు అమృత తుల్యమని ,వాటి విశిష్టత ను వివరిస్తూ మండల కేంద్రమైన చందర్లపాడు లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగనవాడి సూపర్వైజర్లు కార్యకర్తలు ఆయాలు అంగనవాడి పిల్లల తల్లిదం డ్రులతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతాయ న్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల లో భాగం గా ఈ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యరేఖ మాట్లాడుతూ నవజాత శిశువుల బిడ్డ పుట్టిన గంటలోనే తల్లిపాలను బిడ్డకు పట్టడం వల్ల ఎన్నో రోగ నిరోధక శక్తులను అధిగమిస్తారని ప్రతి ఒక్కరూ ఈ తల్లిపాలను నవజాతి శిశువులకు సరైన టైంలో అందించాలని సూచించారు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం వారోత్సవాల ము ఖ్య ఉద్దే శ్యమన్నారు.తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డ శ్రేయస్సుకు ఉపకారం తల్లికి ప్రయోజ నాలు అధికమన్నారు. ఉద్యోగినులైన తల్లులు ఉద్యోగం చేసుకుంటూ తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించడం ఒక సవాలుగా ఉంటోందని గృహిణిగా, ఉద్యోగినిగా జంట కార్య క్రమాలను సమతుల్యం చేసుకో వాలని తెలిపారు. ఈ సంవత్సరం వారోత్స వాలలో ప్రధానంగా ప్రసూతి ప్రయోజనాలపై కూడా చర్చింపబడు తుందన్నారు. ఉద్యోగులైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరించాలన్నారు.తల్లిపాల సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం పౌర సమాజం తీసుకోవాల్సిన చర్యల గురించి విపులంగా ఈ వారోత్సవాలలో వివరించడం జరుగుతోందన్నారు.పిల్లలు ఆరోగ్య వంతులుగా పెరిగి అభివృద్ధి చెంద డానికి బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారం అదన%శీ% గా ప్రారంభించి,తల్లి పాలు రెండు సంవత్సరాల వయస్సు వరకు వీలైనంత ఎక్కువ కాలం ఇప్పిం చడం చేయాలన్నారు.తల్లి పాల శ్రేష్టతను విశిష్టతను తెలిపేందుకు ఈ వారోత్సవాలు కొనసాగిస్తు న్నారన్నారు.తల్లుల్లో అవగాహన పెంచాలన్న ఉద్దేశంతో, తొలి గంటలో బిడ్డకు ఇచ్చే పాలు బిడ్డకు జీవ రక్షా బిందువులని టీకాలతో సమానమన్నారు.తల్లుల్లో అవగాహన లేకపోవడం వల్ల డబ్బా పాలు ఇస్తున్నారన్నారు.. తల్లి పాలు ముద్దు- డబ్బా పాలు వద్దు అన్న నినాదంతో ముందుకు సాగాలన్నారు శిశు మరణాలు తగ్గాలంటే తల్లి పాలు ఆరు నెలల పాటు నిరంతరాయంగా బిడ్డకు తల్లిపాలనే పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చందలపాడు సూపర్వైజర్ శ్రీలత ఏటూరు సూపర్వైజర్ శ్రీదేవి ముప్పాళ్ళ సూపర్వైజర్ ఇస్రాత్ అంగనవాడి కార్యకర్తలు అంగనవాడి పిల్లల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించిన జనసేన



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని పెడన పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ కాంప్లెక్స్ ఆవరణలో పింగళి చిత్రపటానికి జనసేన సెంట్రల్ కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసారు. అలాగే మహాత్మా గాంధీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కూడా పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మట్టా శివ పావని మట్ట నాని షఫీ చిగురు కొండయ్య వరదు రాము వరదు సాయి ముద్దినేని రామకృష్ణ బాకీ నాని కిరణ్ అంజిబాబు నవీన్ అంజి సుబ్బు కూనసాని నాగబాబు పి పాండురంగారావు టిడిపి నాయకులు బెజవాడ నాగరాజు వాహబ్ ఖాన్ హమీదుల్లా తదితరులు పాల్గొన్నారు.



వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో సెంటర్ నుండి ఎర్రుపాలెం రోడ్డు వరకు మరమ్మత్తులు చేయటం జరిగింది. ఈ సందర్భంగా చీరాల భరత్ రెడ్డి, కొల్లిపాక శ్రీనివాసరావు, కోడూరు చిన్నబ్బాయి, తెదేపా నాయకులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

-వీరులపాడు, ఆగష్టు 2 (వార్తాప్రభ) :




Satish : 8019483304 - Ranga : 9247284050

దివ్యసాయి ఎలక్ట్రికల్స్

DIVYASAI ELECTRICALS

WHOLESALE & RETAIL ELECTRICAL GOODS

Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001

VIHAN GM legrand FINECAB


## తొలి ఆషాఢ సారే అందించిన ఆర్. బి.ఎస్. జాతీయ అధ్యక్ష దంపతులు



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** భారతదేశంలో మూడవ సూర్య దేవాలయ మైన ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలోని శ్రీ సూర్య లక్ష్మీనారాయణ ఆలయంలో తొలిసారి ఆషాఢ సారే ను ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులు అందజేశారు. సకల దేవతలు కొలువైన పుణ్యక్షేత్రంగా నిత్యం శోభాయమానంగా విరాజిల్లుతున్న దేవాలయంలో కొలువై ఉన్న అష్టలక్ష్ములకు ఒకేసారి ఆషాడసారే అందించటం ఇదే ప్రప్రథమం కావడం చూసిన వారికి చూడముచ్చటగా కన్నుల పండుగగా ఉన్నదని పరిసర ప్రాంత వాసులు అంటున్నారు. మంగళ వాయిద్యాలతో సన్నాయి కనక తప్పెట్ల మధ్య వేద పండితులు పూర్ణకుంభంతో సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులకు ఆహ్వానం పలికారు. గ్రామంలోని ముత్తయిదువలు సువాసనలు వెదజల్లు పుష్పాలతో నూతన పట్టు వస్త్రాలు గాజులు ఫలాలు కాయగూరలు తదితరాలను అమ్మలను కన్నా అమ్మలకు ఆషాడ సారె రూపంలో శాస్త్రోక్తంగా అందించారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొంగలి పులిహార దద్దోజనం వంటి ఫలహారాలను ఎంతో నియమనిష్టలతో సుచి సుభ్రతలతో వేకువజామునే స్వయంగా తానే భక్తిశ్రద్ధలతో తయారు చేసినట్లు ఆయన చెప్పారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం ఆషాడ సారేను అందిస్తామన్నారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు శుభవార్త

- తక్షణం 4జి సిమ్ ఉచిత సేవలు! ● గుంటూరు బిజినెస్ ఏరియా జిఎం శ్రీధర్ వెల్లడి ● నిమ్మరాజు హర్షం ● ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు కృతజ్ఞతలు



**గుంటూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు సిమ్ కార్డును అప్ గ్రేడ్ చేసుకుని 4జి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. శ్రీధర్ గారు శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. బిఎస్ఎన్ఎల్ దశలవారీగా పాన్ ఇండియా ఆధారంగా 4జి టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. అయినప్పటికీ చాలా మంది వినియోగదారులు ఇప్పటికీ తమ మొబైల్ సేవలను 2జి, 3జి సిమ్ లో మాత్రమే ఉపయోగిస్తున్నారన్నారు. కష్టమర్లకు వారి ప్రాంతాల్లో 4జి సేవలు ప్రారంభించినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సిమ్ ను అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి, 3జి, 4జి సేవలను ఆస్వాదించవచ్చని చెప్పారు. 4జికి అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి సేవలు కొనసాగుతాయని తెలిపారు. 3జి సేవలలో అంతరాయం ఏర్పడుతుందని తెలియజేసారు. 54040కి సిమ్ అనే సందేశాన్ని పంపడం ద్వారా కస్టమర్లు తమ సిమ్ రకాన్ని సులభంగా తెలుసుకోవచ్చని, అలాగే 'నేమ్' అని సందేశము పంపడం ద్వారా తమ పేరును సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన 4జి సిమ్ అప్ గ్రేడ్ ఆఫరును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల విస్తరణ పట్ల టెలికామ్ సలహా కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు. గడచిన మూడేళ్ల కాలంలో తమ కమిటీ హయాంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కమిటీ చైర్మన్ హోదాలో ఈ విషయమై లోక్ సభలో ప్రస్తావించారని, ఆపై ప్రధాని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. బిఎస్ఎన్ఎల్ 4జి సేవల వల్ల ముఖ్యంగా వెనుకబడిన పల్నాడు ప్రాంతవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చలపతిరావు తెలిపారు.

## కొంకేపూడిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం కొంకేపూడి గ్రామంలో శుక్రవారం నాడు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన ఈ వారోత్సవాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన బాలింతలు గర్భిణీలు ఉద్దేశించి సిహెచ్ఓ వి గుణ శ్రీ మాట్లాడుతూ పసిపిల్లలకు తల్లిపాలు అమృతం వంటివి అన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని వివరిం చారు. కనీసం రెండు సంవత్సరాలు పాటు పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉప్పాల నాగలక్ష్మి( కొంకేపూడి ) కాగిత నాగలక్ష్మి ( కూడూరు ) యం జయశ్రీ (కృష్ణాపురం) ఏఎన్ఎం ధనలక్ష్మి ఆశ వర్కర్లు అమలేశ్వరి వరలక్ష్మి తల్లులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ కొలికిపూడి రాక సువర్ణ యుగానికి తొలి అడుగు



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజవర్గ శాసనసభ్యులు కులమత రాజకీయాలకతీతంగా సమ న్యాయం చేసే లక్ష్యంగా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించడం జరిగింది. ఆర్ అండ్ బీ రహదారి మీద వాన నీరు నిలబడాన్ని గమనించిన ఆయన మేరువా మట్టి పోసిన వ్యాపార యజమానులు స్వచ్ఛందంగా వారం రోజులలో ఆ మట్టి తొలగించి సహకరించాలని గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం ఈవో హరికృష్ణ గ్రామంలో ఉన్న అన్ని వ్యాపార సంస్థలకు నోటీసులు జారీ చేశారు. విసన్నపేట గ్రామపంచాయతీ పుట్టి 67 సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రజా ఆరోగ్యాన్ని ఇంత సూక్ష్మంగా పట్టించుకున్న దాఖలాలు లేవని చరిత్రలో గుర్తుండిపోయే శాసనసభ్యునిగా కొలికపూడి శ్రీనివాసరావు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని సర్వత్ర అనుకుంటున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి,ఆగస్టు 2 (వార్తాప్రభ):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్, సుభాష్ చంద్ర బోస్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, శివ,మునాఫ్ ఖాన్, ఇస్మాయిల్,ముక్తర్,వెంకటేష్, సత్యనారాయణ యాదవ్,బుజంగం, రాములుయాదవ్,ఖాజా, అష్రఫ్,మహిళలు శశిరేఖ,లక్ష్మీ, పార్వతి పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ

**శేరిలింగంపల్లి,ఆగస్టు 2 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ లోని పోచమ్మ దేవాలయంలో పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మక్త గ్రామస్తులకు,భక్తులకు అన్నప్రసాదం



నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఆషాడ మాసం లో గ్రామం లోని పోచమ్మ దేవతకు గ్రామస్తులందరు భక్తిశ్రద్దలతో భోనాలు సమర్పించిన అనంతరం ఒడిపబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా చేయడం గ్రామం లో అనాదిగా వస్తున్న ఆచారమని, గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉంటారని వారి నమ్మకమాని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామం లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు,కష్టాలు రాకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు, అ పోచమ్మ తల్లి అనుగ్రహం గ్రామస్తులపై ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 2 (వార్తాప్రభ):** 2- 8 -2024 నాడు. కూకట్ పల్లి 121 డివిజన్ హనుమాన్ నగర్ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం జరిగినది. తల్లులకు పిల్లల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగినది తల్లిపాలు పిల్లలకు ఎలా పట్టించాలి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై వివరించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి హనుమాన్ నగర్ అంగన్వాడి టీచర్ జి. అరుణ జ్యోతి,ప్రగతి నగర్ టీచర్లు. అరుంధతి,సునీత, ఏఎన్ఎం మంజుల,మరియు ఆశా వర్కర్లు లక్ష్మి రాజేశ్వరి,భాగ్యలక్ష్మి, ఆర్.పి. సంగీత,ప్రమీల, పిల్లల తల్లులు,మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మురికి కాలువలను శుభ్రం చేయండి

## సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 2 (వార్తప్రభ)** మురికి కాలువలు శుభ్రం చేయాలంటున్న గ్రామస్తులు వేపలగడ్డ గ్రామం లో మురికి కాలువలలో చెత్తాచెదారాలు చేరి దుర్వాసన వెదజల్లుతున్నాయని గ్రామస్తులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ వేపల గడ్డ గ్రామ శాఖ ఆధ్వర్యంలో



పంచాయతీ సెక్రటరీకి ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత డ్రైనేజీలలో చెత్త తీసి బ్లీచింగ్ చల్లాలని, ఎల్ఆర్ఎస్ వెంచర్లలో రోడ్లకి గ్రావెల్ పోసి, గుంతలు పూడ్చాలని, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు సుజాతనగర్ గ్రామపంచాయతీ చెత్తాచెదారం అంతా డంపింగ్ యార్డ్ లో వేయకుండా వాగులో వేయడంతో పశువులు నీళ్ల తాగి జబ్బున పడుతున్నాయి అన్నారు ఆ వాగులో చెత్తా చెదారం వేయకుండా మార్చాలనీ అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర శ్రీనివాసరావు, ఉడుగుల శ్రీకాంత్, చిలక రెడ్డి కొంపెల్లి ఐలయ్య, చిన్నబోయిన గంగయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు

# 30 సంవత్సరాల మందకృష్ణ పోరాటానికి ఫలితం ఈ తీర్పు

## తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి,ఎం జె ఎఫ్ ఇంచార్జ్

## మాదిగల కలను నెరవేర్చిన మోడీ- కార్పొరేటర్ రాజలక్ష్మి



**మల్కాజిగిరి ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):** 30 సంవత్సరాల అల్పరుగని పోరాట యోధులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి, మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పైసలు కోర్టు తీర్పును సాగదీస్తూ మాదిగ జర్నలిస్టు ఫోరం మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిప్పారపు లక్ష్మణ మాదిగ, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ లు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ 70 సంవత్సరాల ఆకాంక్షల 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు కోసం కమిటీని వేసి వేగవంతం చేసిన మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం ఈ విజయాన్ని చేకూర్చిందని చెప్పారు. అంబేద్కర్ సాగించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచడమే ఈ తీర్పు ఉద్దేశం అని పేర్కొన్నారు. 30 సంవత్సరాల తన జాతి కోసం పోరాటం చేసిన 30 సంవత్సరాల తన జాతి కోసం పోరాటం చేసి ఎన్నో కష్టనష్టా లను ఎదుర్కొని భారత ప్రధాని నరేంద్ర మోడీని సైతం ఒప్పించి తన సామాజిక వర్గాల మీటింగ్లో భాగంగా నరేంద్ర మోడీ నోటితో ఎస్సీ వర్గీకరణ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తీసుకుని ఈరోజు సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా తీర్పు తీసుకువచ్చిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. అదే మాట ప్రకారం నరేంద్ర మోడీ తీర్పుతోందాగా వచ్చేందుకు కమిటీని వేసి సహకరించినందుకు ఎస్సీ ఎస్టీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను లక్ష్మణ్ చెప్పారు. కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలు రాజ్యాంగ పాలాలను సమానంగా పంచుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందరికీ న్యాయం చేసేందుకు ముందుకు వెళుతుందని ఈ తీర్పు ఉదాహరణ అని తెలిపారు. సామాజిక న్యాయానికి కట్టుబడి బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని మాదిగల ఉద్యమస్ఫూర్తి ఎంతో గొప్పదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్, జన్ను నరేష్,తుపాకుల రమేష్, ప్రభాకర్,వినయ్,అభి,బిజెపి నాయకులు ఓం ప్రకాష్,సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ వార్షిక స్నాతకోత్సవం నిర్వహించిన మహీంద్రా యూనివర్శిటీ

## 751 మంది విద్యార్థులకు డిగ్రీల ప్రదానం



**హైదరాబాద్ : ఆగస్ట 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహీంద్రా విశ్వవిద్యాలయం ఈరోజు తమ మూడవ వార్షిక స్నాతకోత్సవాన్ని నిర్వహించి, 751 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేసింది. ఈ వేడుకలో విద్యా పరంగా అత్యుతమ ప్రతిభ కనబరచడం తో పాటుగా పరిశోధనల పరంగా విజయాలు సాధించిన మరియు సమాజానికి అసామాన్యమైన సేవలను అందించిన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేశారు. ఈ సంవత్సరం ఎగ్జిక్యూటివ్ ఎంబిఏ ప్రోగ్రామ్‌లోని




విద్యార్థుల కోసం కూడా మొదటి సారిగా స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ దామోదర్ రాజనరసింహ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ ప్రమోటర్ డైరెక్టర్, అపోలో హెల్త్ అండ్ అపోలో ఫార్మసీస్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభనా కామినేని గౌరవ అతిథిగా హాజరయ్యారు. మహీంద్రా యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్ శ్రీ సిపి గుర్నానీ, మహీంద్రా యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్ శ్రీ మోహిత్ జోషి, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యురాలు శ్రీమతి అనుజా మహీంద్ర శర్మ కూడా పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీలో స్టూడెంట్ రెసిడెంట్ హాల్‌ను శ్రీ రాజనరసింహ మరియు శ్రీమతి కామినేని ప్రారంభించారు. ఈ స్నాతకోత్సవంలో శ్రీ దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ.. " రిస్క్‌లు తీసుకోవడానికి ఇష్టపడే మరియు ఎక్సలెన్స్‌పై దృష్టి సారించే విద్యార్థులను మహీంద్రా యూనివర్శిటీ ప్రోత్సహిస్తోంది.." అని అన్నారు. శ్రీమతి శోభనా కామినేని మాట్లాడుతూ, నేటి డిజిటలైజ్డ్ ప్రపంచంలో యువత లక్ష్యత ఆలోచనలపై దృష్టి పెట్టాలన్నారు. మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్, శ్రీ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కేవలం సాంకేతిక రంగాలకు మాత్రమే కాకుండా, సాంకేతికత మరియు మానవీయ శాస్త్రాల మధ్య సంబంధాలను అర్థం చేసుకునే విస్తృత ఆలోచనాపరులను రూపొందించడంలో సహాయపడుతుందన్నారు. మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదూరి మాట్లాడుతూ, " శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను సన్నద్ధం చేసే కార్యక్రమాలను కూడా తాము ప్రారంభించామన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ఊపిరిలూదిన శ్రీ వినీత్ నయ్యర్‌కు మరణానంతరం గౌరవ డాక్టరేట్ ను స్నాతకోత్సవంలో భాగంగా అందజేసారు.

# "పదవి లేకున్నా ప్రజల కొరకు పని చేస్తా" నారగోని అంజయ్య



**అడ్డగూడూర్: ఆగస్టు 2 (వార్త ప్రభ** అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య పదవి కాలం ముగిసిన తన ఊరి మీద ఉన్న ప్రేమతో, తన ఊరి ఆడబిడ్డలు రాబోయే బోనాలు, బతుకమ్మ పండుగలకి ఇబ్బంది పడకూడదు అని గ్రామ పంచాయతీ దగ్గర డబ్బులు లేకున్నా, తన సొంత డబ్బులు యాభై వేల నుండి లక్ష రూపాయల ఖర్చు పెట్టి బాటలు, కాలవలు, దేవుని గుళ్ల చుట్టూ ఇసుక పోస్తున్న లక్ష్మీదేవికాల్వ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారగోని అంజయ్య గౌడ్ అన్నారు.

# మంచినీటి పైప్ లైన్ పగిలి నెల రోజులైనా పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తా ప్రభ )** మున్సిపల్ మంచినీటి సరఫరా పైప్ లైన్ పగిలి నెల రోజులు అవుతున్న స్థానిక మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఒకటో వార్డు డాంగే నగర్ నుండి శివగంగా కాలనీ కి వెళ్లే సిమెంట్ రోడ్డు పక్కన మున్సిపల్ మంచినీరు సరఫరా చేసే పైప్ లైన్ పగిలి నెల రోజులుగా మున్సిపల్ వాటర్ వృధాగా పోతుంది. ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ సిబ్బంది నమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని. మంచినీటితోపాటు మురికి నీరు కూడా సరఫరా అవుతుందని . అసలే పట్టణంలో డయేరియా కేసులు అధికంగా నమోదు అవుతుంటే తమకు అనారోగ్యం వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది పగిలిన పైప్ లైన్ ను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# సూరారం కట్ట మైసమ్మ ఆలయంను సందర్శించిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



సూరారం లోని కట్ట మైసమ్మ అమ్మవారిని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, మహేందర్ యాదవ్, భరత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి -శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు శుక్రవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం చర్చ్ గాగిలాపూర్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాశ్వత పరిష్కార దిశగా అభివృద్ధి పనులు

## -మూడవ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్,

## -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

**జవహర్ నగర్,ఆగస్టు,02:(వార్తా ప్రభ)** భూగర్భ డ్రైనేజీ సమస్యలకు



శాశ్వత పరిష్కారాన్ని అందించే దిశగా భూగర్భ డ్రైనేజీ పనులను. చేపడుతున్నట్లు కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, 3వ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ లో ఐదు లక్షల రూపాయల సాధారణ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో. మనోధర్ రెడ్డి,శాగంటి వెంకటేష్, మానుపాటి వెంకటేశం,అశోక్ గుప్తా, సుధాకర్ గౌడ్, కటకం శ్రీనివాస్, సాయి కుమార్, రాజు కె. మధు, కనకయ్య, వి. రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న -మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**జవహర్ నగర్,ఆగస్టు,02:(వార్తా ప్రభ)** జవహర్ మున్సిపల్ పరిధిలోని గబ్బిలాల పేటలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ హాజరయ్యారు. పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నటువంటి పౌష్టిక ఆహారాన్ని గురించి ఆరా తీశారు. అందిస్తున్నటువంటి ఆహారాన్ని వాటి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలు ఎంతో ఆరోగ్యం గా ఉంటారన్నారు. తల్లి పాల వలన పిల్లలకు కలిగే లాభాల గురించి పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ అనురాధ,స్థానిక డివిజన్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## బొత్సకు చాన్స్ ఇచ్చిన జగన్

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున అభ్యర్థి ఖరారు అయ్యారు. సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు జగన్ చాన్స్ ఇచ్చారు. తాడేపల్లిలోని వైసీపీ పార్టీ ఆఫీసులో విశాఖ జిల్లాకు చెందిన పార్టీ నాయకులతో శుక్రవారం జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. చివరికి సీనియర్ నేత బొత్స పేరుని ఖరారు చేశారు. విశాఖ ఎమ్మెల్సీ పదవికి 2021 నవంబ 27న వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మొత్తం లోకల్ బడీస్ లో వైసీపీకి బలం ఉండడం వైసీపీ అధికారంలో ఉండటంతో ఆనాడు టీడీపీ పోటీకి పెట్టలేదు. అదే ఏడాది డిసెంబర్ 8న వంశీ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఇక ఆయన 2023లో జనసేనలో చేరారు. దాంతో ఆయన మీద అనర్హత వేటు పడింది. అయితే వంశీ జనసేన నుంచి విశాఖ దక్షిణం ఎమ్మెల్యేగా గెలిచారు. ఇదిలా ఉంటే ఈ ఎమ్మెల్సీ పదవికి ఆగస్టు 30న పోలింగ్ జరగనుంది. ఫలితాలు సెప్టెంబర్ 3న వెల్లడవుతాయి. మొత్తం లోకల్ బాడీస్ ఓట్లు 830 ఉంటే ఇందులో వైసీపీకి 615 టీడీపీ కూటమికి 215 ఉన్నాయి. అయితే వైసీపీ నుంచి ఫిరాయింపులు జరుగుతున్న నేపథ్యంలో కూటమి ముందుకు దూసుకుని వస్తోంది. అంగబలం అర్ధబలం కలిగిన వారు ఈ పదవికి పోటీ చేస్తే అధికార కూటమిని తట్టుకుని నిలబడతారు అని భావించి జగన్ బొత్సను ఎంపిక చేశారు అని అంటున్నారు. ఈ పదవి కోసం పోటీ చేసేందుకు మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, విశాఖ వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులు రేసులో ఉన్నారు. అయితే జగన్ బొత్స పేరుని ప్రకటించడం విశేషం. బొత్స అయితేనే ఇపుడున్న పరిస్థితులల్లో కూటమిని దూకుడుని తట్టుకుని నిలబడతారు అని జగన్ భావించడం వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే విశాఖ జిల్లా రాజకీయాలలో విజయంగరం నుంచి వచ్చిన వారికి అవకాశాలు ఇవ్వడం మీద వైసీపీలో చర్చ సాగుతోంది. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా విశాఖ ఎంపీ పదవిని విజయనగరం జిల్లాకు చెందిన బొత్స ఝాన్సీకి ఇచ్చారు. ఇపుడు బొత్సను ఎమ్మెల్సీ పదవికి అభ్యర్థిగా ఖరారు చేశారు. దాంతో విశాఖ వైసీపీ నాయకులు అసంతృప్తి చెందుతున్నట్లుగా చెబుతున్నారు. విశాఖ జిల్లాలో నేతలు లేనట్లుగా పక్క జిల్లాకు చెందిన వారికి చాన్స్ ఇవ్వడమేంటని అంటున్నారు. విజయనగరం జిల్లాలోనూ ఒక ఎమ్మెల్సీ పదవి స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అవుతోందని అంతగా బొత్స మీద గురి ఉంటే ఆ పదవికి ఆయనను పోటీకి పెట్టవచ్చు కదా అని కూడా అంటున్నారు. అయితే టీడీపీ కూటమి రాజకీయాలను ఎదుర్కోవడం కత్తి మీద సాము లాంటి వ్యవహారమని అందుకే జగన్ అన్నీ ఆలోచించే బొత్సను బరిలోకి దింపారని అంటున్నారు. ఈ పదవిలో కనుక నెగ్గితే బొత్స 2027 డిసెంబర్ దాకా కొనసాగుతారు.

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఆగస్టు 15 నుంచి అందుబాటులో కి అన్నా క్యాంటీన్లు

### విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ వెల్లడి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలోని మూడు అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15 న పున: ప్రారంభించడానికి పనులను వేగవంతం చేసామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. జోనల్ కమిషనర్ రమ్య కీర్తన ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం కాళేశ్వర రావుమార్కెట్, భవానిపురం, హెచ్ బి కాలనీలలోని, అన్నా క్యాంటీన్ల భవనాలను ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇతర అవసరాలకు వినియోగించిన అన్నా క్యాంటీన్ భవనాలను ఆధునికరించి అతి త్వరగా ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. అన్నా క్యాంటిన్లు ప్రారంభమైతే రోజువారి కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వంటి వారికి తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందుతుందన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ఎన్డీయే కూటమి ప్రభుత్వం పునరుద్ధరించడం పై ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంలోని, అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి, అన్నా క్యాంటీన్లను ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని ఇప్పటికే పనులు చివరి దశకు చేరుకున్నాయని జోనల్ కమిషనర్ రమ్య కీర్తన తెలిపారు.

## మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం కావాలి -కలెక్టర్



**మచిలీపట్నం ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు కీ.శే. పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పింగళి వెంకయ్య మన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, జాతీయ జెండా రూపశిల్పిగా పింగళి వెంకయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఇన్చార్జి శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేము ప్రభుత్వ ఉద్యోగులం కాదండోయ్... మాకూ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వండి మహాప్రభో...

### వెట్టి చాకిరీ ఉద్యోగం నుండి విముక్తి పొందిన హోమ్ గార్డుల వేడుకోలు

**(యేమినేని వెంకట రమణ )**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏదీ లేకుండా వుండెకన్నా ఏదో ఒకటీ ఉండాలనే చందంగా బతుకుదెరువు కోసం హోమ్ గార్డు గా జీవనం సాగించిన వారికి ఆ ఉద్యోగమే నేడు వృద్ధాప్యం పింఛన్లుకు అనర్హులుగా చేయగా రెంటికీ చెడ్డ రేవడి గా మారింది హోమ్ కార్డుల స్థితిగతులు. హోంగార్డులుగా విధులు నిర్వహించిన వారు ఎందరో నేడు (“”వయస్సు రీత్యా బలవంతపు పదవీ విరమణ””) చెయ్యాల్సి వచ్చింది. అప్పటి వరకు అరకొర జీతాలతో బతుకు బండిని నెట్టుకొచ్చిన వారంతా నేడు ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదైవున్నారు. ఐతే వారికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పింఛన్లురావు. వారంతా కాంట్రాక్టు ఉ ద్యోగుల జాబితాలోకి వస్తున్నారు. వయస్సు రీత్యా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగ విరమణ చేయాల్సిందే.....హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న కాలంలో “”వీళ్లంతా ప్రభుత్వం గుర్తించిన పాలేరులే”” అన్న చందంగా “”పురుషులైతే”” తన పై అధికారులు చెప్పునట్టుగా ఇంటి పనులు చెయ్యాల్సి వచ్చేది. మహిళా హోంగార్డులైతే తన పై అధికారి “”అమ్మగారు”” చెప్పిన ఇంటిపని వంటపని చెయ్యాల్సి వచ్చేది. ఇదంతా బహిరంగ రహస్యమే... ఎలాగోలా జీవనోపాధి కోసం ఆత్మాభిమానం చంపుకొని వెట్టి చాకిరీ చేసిన వారెందరో.... కానీ పదవీ విరమణ తరువాత హోంగార్డులు జీవన విధానం దుర్భరంగా మారిందని పలువురు హోంగార్డులు గగ్గోలు పెడుతున్నారు. హోంగార్డు గా పదవీ విరమణ చేసినా తాము తమ జీవితంలో కొంత హోంగార్డు సంక్షేమ నిధిలో మదపు చేసుకొన్న డబ్బులు తప్ప తమకు పదవీ విరమణ ఉద్యోగులకు వర్తించే గ్రాడ్యువిటి గానీ పింఛన్లు గానీ లేవు ఇలాంటి పరిస్థితుల్లో తమకు ప్రభుత్వం ఇస్తున్న వృద్ధాప్యం పింఛన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తుల చేసుకొన్నా.. ప్రభుత్వం రికార్డుల ప్రకారం తాము ప్రభుత్వ ఉద్యోగుల కేటగిరీల్లో ఉన్నందున తాము పింఛన్లు పొందడానికి అనర్హులుగా ప్రభుత్వ సంక్షేమ శాఖ అధికారులు ప్రకటిస్తున్నారని హోంగార్డులు గగ్గోలు పెడుతున్నారు. అయ్యా ప్రభుత్వ అధికారులూ మాగోడు అర్ధం చేసుకుని ప్రభుత్వ రికార్డుల్లో వున్న హోంగార్డుల పేర్లను తొలిగించాలని తద్వారా ప్రభుత్వం అందించే వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాదిమంది హోంగార్డులు వేడుకొంటున్నారు.

## కృష్ణలంక రిటైనింగ్ వాల్ దగ్గర డ్రైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

- రివర్ ఫ్రంట్ పార్క్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురండి
- రామలింగేశ్వర నగర్ ఎస్ టి పి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయండి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణలంక రిటర్నింగ్ వాల్ దగ్గర, వర్షం పడిన, వాడుక నీరైనా బయటకు వెళ్లే దారి లేక మురుగునీరుగా మారుతోందని అక్కడ నివసిస్తున్న ప్రజలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర తన పరిశీలనలో ప్రజలను అడిగి తెలుసుకున్న సమస్యలలో ఒకటైన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారముగా, డ్రైన్ నిర్మించుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వగా, ఆ డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం తన పర్యటనలో మ్యాప్ ఆధారంగా పరిశీలించి, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి ఏర్పాటు చేసిన కనకదుర్గ వారధి దగ్గర గల రివర్ ఫ్రెంట్ పార్కులో ఫెన్సింగ్ పనులను పూర్తి చేసి త్వరలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రివర్ ఫ్రంట్ పార్క్ ప్రారంభం నుండి చివరి వరకు నడుస్తూ పార్క్ లో అధికారులు తీసుకోవాల్సిన చర్యల పట్ల అధికారులకు సూచనలు చేశారు. తదుపరి రామలింగేశ్వర నగర్ ఎస్టిపి పరిశీలించి, వాటర్ ట్రీట్మెంట్ లో జరుగుతున్న ప్రాసెస్ ని పరిశీలించారు. అప్గ్రేడేషన్ లో పూర్తి కావాల్సిన పనులన్నీ త్వరగా పూర్తిచేసి, వాటర్ ట్రీట్మెంట్ ను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో పాటు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, జి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం అమలు విషయంలో ఎన్డీయే ప్రభుత్వం వెనకడుగా...

- ఎన్డీయే కూటమి వాగ్దానాలు, మాటలకే పరిమితమా???
- ఎన్నికలలో, ఆకాశమే హద్దుగా సంక్షేమ పథకాలను ప్రకటనలు
- అధికారం లోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం, అమలులో మాత్రం పాతాళమే హద్దుగా వ్యవహరిస్తుంది.
- ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ప్రచారంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి “తల్లికి వందనం వర్తింపచేస్తామని ఆకాశమే హద్దుగా హామీలు అప్పుడు ఇచ్చి ఇప్పుడు పాతాళమే హద్దు అన్నంత స్తాయిలో హామీలు తుంగలో తొక్కారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు ఎన్డీయే కూటమి పాలనపై ఓ ప్రకటనలో విమర్శలు ఎక్కుపెట్టారు. పిల్లల స్థానంలో తల్లుల సంఖ్య ప్రామాణికం అయ్యింది. ఏది మహిళా ఉచిత బస్సు? ఏది నిరుద్యోగ భృతి? ఏది వాలంటీర్లకు 10,000 వేతనం? ఇలా వారు ప్రకటించిన పథకాల గురించి ఏది? ఏది? ఎక్కడ? ఎప్పుడు? అని ప్రశ్నించుకుంటూ పోతే, ఇదిగో, అప్పుడు, ఇక్కడ, అని ఒక్క పథకం గురించైనా సమాధాన పరిచే స్థితిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉందా?” అంటూ కందుల ధ్వజమెత్తారు. మీకోసం విందుభోజనం తయారు చేసాం, వాసన చూసి కడుపు నింపుకోండి “అన్నట్లుగా ఉండి ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధోరణి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజల చెవుల్లోకి చొప్పించిన మీ సంక్షేమ పథకాలు, ప్రజల నోట్లోకి ఎప్పుడు వస్తాయో కూటమి ప్రభుత్వం తక్షణమే ప్రజలకు చెప్పాలికందుల పరమేశ్వర రావు ఘాటుగా విమర్శించారు. తల్లికి వందనం ఈ ఏడాది నుండే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## మూడు దశాబ్దాల ఉద్యమంలోఅమరులు లైన మాదిగ జాతి బిడ్డల త్యాగానికి ప్రతి రూపం ఈ తీర్పు

- పశ్చిమ నియోజకవర్గం ఎస్ సి సెల్ అధికారం ప్రతినిధి గద్దల ప్రసాద్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు దశాబ్దాల కాలంలో ఎస్ సి ఎస్ టి వర్గీకరణ కోసం చేసిన పోరాటంలో అమరులైన ఎందరో మాదిగ జాతి బిడ్డల ప్రాణ త్యాగం ప్రతిరూపం ఈ సుప్రీంకోర్టు తీర్పు అని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎస్ సి సెల్ అధికార ప్రతినిధి గద్దల ప్రసాద్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం లోని ఎమ్మెస్ బేగ్ తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచనల తీర్పు ఇవ్వడాని స్వాగతిస్తున్నాము అని సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిందని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.. ఈ మేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. నేడు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉ పవర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సంచలన తీర్పు ఇచ్చిందని విద్య, ఉ ద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకత ఉందని తెలిపిందని ప్రసాద్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే వర్గీకరణ చేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని పేర్కొందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల ఉపవర్గీకరణ అనేది ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని అన్నారు వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ చూపారని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన చట్టం వల్లే న్యాయం బతికిందని పేర్కొన్నారు. ఆయన ఉన్నది న్యాయం వైపే అని మళ్ళీ రుజువైందని బాబు సీఎంగా ఉండటం తమ జాతికి ఉపయోగపడుతుందని, ఈ విజయాన్ని అమరులకు, ఉద్యమకారులకు అంకితం ఇస్తున్నామన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ కు భద్రాచలం రామయ్య పవిత్ర ఆషాఢ మాసం సారె

### అమ్మవారికి పవిత్ర సారె సమర్పించిన భద్రాచలం ఈవో ఎల్. రమాదేవి మరియు ఆలయ అధికారులు.



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై ఆషాడ మాసం సంధర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటలో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్రం, భద్రాచలం నుండి భద్రాచలం లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహనాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి మరియు అధికారులు అమ్మవారి ఆలయమునకు విచ్చేయగా వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అమ్మవారి ఆలయ అధికారులు. శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా దుర్గ గుడి ఈవో కె ఎస్ రామరావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం వీరికి అందజేశారు...

## పశ్చిమ తహాశీల్దార్ గా బాధ్యతలు చేపట్టనున్న ప్రజల మనిషి ఇంతియాజ్

### విజయవాడ పశ్చిమ తహసీల్దార్ గా షేక్ ఇంతియాజ్ పాషా నియామకం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ తహాశీల్దార్ గా జిల్లాలో సుపరిచితులు షేక్ ఇంతియాజ్ పాషా బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో అయన పనిచేసిన ప్రతిచోటా ప్రజల మనిషిగా తనదైన శైలిలో ప్రజల మనస్సుల్లో ముద్ర చేసుకొన్నారు. 2009 గ్రూప్ 2 ఆఫీసర్ గా రెవిన్యూ సర్వీస్ లోకి వచ్చిన ఇంతియాజ్ పాషా నూజివీడు, ఇబ్రహీంపట్నం, జి కొండూరు తహసీల్దార్ గా అందించిన సేవలు ఆ ప్రాంతాల్లో ప్రజల్లో గూడుకట్టుకొన్నాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనాధికారి గా కూడా పనిచేశారు. విజయవాడ పశ్చిమ కార్యాలయం మొదటి తహాశీల్దారు గా కూడా కొంత కాలం పనిచేశారు. మృదు స్వభావి గా పేరు వున్న పాషా పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం పరిధి లోని కరకట్ట క్రమబద్దీకరణ, కొండ ప్రాంతం ఇండ్లు క్రమబద్దీకణ, భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడే వంటి సమస్యలకు పరిష్కారం చూపుతారని ప్రజలు ఆశిస్తున్నారు. ఇక్కడకు వస్తున్న ఆయనకు ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతం పలుకుతున్నారు.

## బంగారు పధకం నకు విరాళము అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం డోనార్ సెల్ నందు అరవింద్ నగర్, అనంతపురంకు చెందిన బి. క్రియాన్ష్ లోక్ రెడ్డి మరియు కుటుంబసభ్యులు రూ. 1,01,116/–ల ను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ ఈవో కె ఎస్ రామరావు ని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా ఆలయ ఈవో అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## నీ స్నేహం మర్చిపోలేనిది నేస్తమా......

### స్నేహితుని జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రాణ స్నేహితుని అకాల మృతిని స్నేహితులు మర్చిపోలేక పోతున్నారు. తన స్నేహితుని జ్ఞాపకాలను పేదవారితో పంచుకొంటూ... అతనికి నివాళులు అర్పించారు. చిట్టినగర్ కి చెందిన రాయన ప్రతాఫ్ అనే యువకుడు ఇటీవల అకస్మాత్తుగా మృత్యువాత పడ్డారు. అతను స్నేహితులను ప్రతాఫ్ జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి. అందుకే శుక్రవారం దివంగత రాయన ప్రతాఫ్ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాయన శ్రీకాంత్, శేఖర్, రమేష్, సతీష్, శివ, ప్రసాద్, రాము, పరశు రామ్, విజయ్, అనిల్, సూరిబాబు, కుమార్, రవి, కిషోర్, పవన్ సాయి, గణేష్, కిరణ్, ఆయన మిత్ర బృందం అంతా పాల్గొని ప్రతాప్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలకు అన్నదానం చేసి ఆయనను స్మరించుకుంటూ ఘననివాళులు అర్పించారు.

## వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలి- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన కలక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో మౌలిక వసతులు, అడ్మిషన్లు, అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, సమస్యలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు, ఇతర వసతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. దివ్యాంగులకు చేతి కర్రలు, వినికిడి పరికరాలు, మూడు చక్రాల సైకిళ్ల పంపిణీపై ఆరా తీసి అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖలో విధులు నిర్వర్తించేందుకు తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని జిల్లా అధికారి కలెక్టర్కు తెలుపగా, దీనిపై సంబంధిత ప్రిన్సిపల్ సెక్రెటరీకి రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ కే శంకర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి ప్రకాష్ రావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ వాడ్రేవు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై తల్లిదండ్రులు అవగాహనపెంచుకోవాలి- ఎస్ఐ పద్మ!!!



**మచిలీపట్నం ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఈ విషయాలపై అవగాహన పెంచుకొని పిల్లలకు యుక్త వయసు వచ్చిన తర్వాతే వివాహం జరిపించాలని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పద్మ అన్నారు. ఐక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రుస్తుంబాధ మున్సిపల్ పార్క్ బాలికల ఉన్నత పాఠశాల లో ఆర్ పేట ఇన్చార్జ్ ఎస్ఐ మస్తాన్ ఖాన్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపట్ల అవగాహన కలిగి ఉండాలని, బాల కార్మికుల వలే మారకూడదని, బిక్షాటన మాని ఉన్నత విద్య అభ్యసించి దేశానికి పట్టుకొమ్మలు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ, ఐక్యం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, టీఏఎస్ అధినేత రామకృష్ణ, సీతాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అనిగండ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**పెనుగంచిప్రోలు ఆగస్టు 2 (వార్తప్రభ)**మండలం లోని అనిగండ్లపాడు అంగన్వాడి కేంద్రం 2 నందు సిడిపిఓ లక్ష్మీ భార్గవి,సూపర్వైజర్ ఉషారాణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఉషారాణి, ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి ప్రియదర్శిని మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్య తను గురించి గర్భవతులకు, బాలింతలకు పసిపిల్ల తల్లులకు వివరించడం జరిగినది పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించా లని కేవలం ఆరు నెలలు మాత్రమే తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు తల్లి ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందిం చుతుందని వివరించడం జరిగినది.అనంతరంఏం.ఎల్ .హెచ్. పి ప్రియాంక,ప్రవీణ బిడ్డలకు పాలు ఇచ్చే విధానం పద్ధతులు, బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడు కావలసిన శుభ్రత మొదలగు వాటిని గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి ,అంగన్వాడీ కార్యకర్తలు విజయ, సుశీల, వరలక్ష్మి, మాధవి, రాజేశ్వరి, నాగమణి, జ్యోతి, హెలెన్, ఆశా వర్కర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధమురళి తదిత రులు పాల్గొన్నారు.


In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. 77/2023
Between :-
తిరుమలశెట్టి వెంకన్న బాబు
... పిటీషనరు
మరియు
షేక్ మస్తాన్ వలి మరియు ఇతరులు
... రెస్పాండెంట్లు
To
R-2 : షేక్ అబ్దుల్ రఫీ, S/o. మునాఫ్, వాన్ ఓనరు, R/o. 25-17-164, 11th Line, శ్రీనివాసరావు తోట, గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరుకు రోడ్డు ప్రమాదములో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా, సదరు 2వ రెస్పాండెంటు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 14-08-2024న వాయిదా అయి వున్నది. కావున మీరు ది. 14-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order )
I. మురళీ కృష్ణధర్
M.A., LL.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096
2-8-2024



In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. 76/2023
Between :-
తిరుమలశెట్టి కృష్ణ కుమారి
... పిటీషనరు
మరియు
షేక్ మస్తాన్ వలి మరియు ఇతరులు
... రెస్పాండెంట్లు
To
R-2 : షేక్ అబ్దుల్ రఫీ, S/o. మునాఫ్, వాన్ ఓనరు, R/o. 25-17-164, 11th Line, శ్రీనివాసరావు తోట, గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరుకు రోడ్డు ప్రమాదములో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా, సదరు 2వ రెస్పాండెంటు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 13-08-2024న వాయిదా అయి వున్నది. కావున మీరు ది. 13-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order )
I. మురళీ కృష్ణధర్
M.A., LL.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096
2-8-2024


# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయండి

- ఈనెల 5 వ తేదీ నాటికి ఇందిరాగాంధీ స్టేడియాన్ని సిద్ధం చేయండి..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర స్థాయి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జి. సృజన శుక్రవారం స్టేడియంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన 78వ స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ అబ్దుల్ నజీర్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులు వేడుకలలో పాల్గొంటారన్నారు. స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సుమారు ఆరు వేల మందికి పైగా విద్యార్థి విద్యార్థులు హాజరు కానున్నారని వారికి అవసరమైన అల్పహారం త్రాగునీరు అందించేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపిఎస్ఆర్‌టిసి, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సంప్లయి, తదితర అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ విఐపిలకు వివిఐపిలకు ప్రోటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారిగా పాస్‌లను మంజూరు చేయాలన్నారు. ఏర్పాట్ల నిర్వహణలో ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రిహార్సల్స్ నిర్వహించే నాటికి పూర్తి స్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర, ఆర్‌డివో భవానిశంకర్, డిసిపిలు గౌతమీశాలి, ఏబిటీఎస్ ఉదయరాణి, కె చక్రవర్తి, ఎసిపి కె. దామెదరావు, సమాచార శాఖ రీజనల్ ఇంజనీర్ సి.వి.కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యు. వెంకట సుబ్బారావు, ఆర్అండ్‌బి ఎస్ఇ వి.కె. విజయశ్రీ, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డియంఅండ్‌హెచ్‌వో యం. సుహాసిని, డిఐపిఆర్‌వో యు. సురేంద్రనాథ్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, వియంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫలించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కృషి

- త్వరలో మల్లవల్లి అశోక్ లేలాండ్ ప్లాంట్ పునఃప్రారంభం
- అంగీకారం తెలిపిన అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ జి. హిందూజ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకి విసిగిపోయి, వారి విధానాలతో ఫ్యాక్టరీ నడపలేక మూసివేసిన అశోక్ లేలాండ్ సంస్థ కృష్ణజిల్లా బాపులపాడు మండలంలోని మల్లవల్లిలో తయారీ ప్లాంట్ ను పునః ప్రారంభించేందుకు సిద్దమవుతుంది. 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిన ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, 2024 జూలై 29వ తేదీ అశోక్ లేలాండ్ కంపెనీ ఛైర్మన్ ధీరజ్ జి. హిందూజ కి లేఖ రాయటం జరిగింది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటంతో ఎపిను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషి వివరించటం జరిగింది. ప్లాంట్ ప్రారంభిస్తే దాదాపు 5 వేల మంది నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశం దొరుకుతుందని వివరించారు. ఎంపి కేశినేని శివనాథ్ లేఖకు ఆ కంపెనీ ఛైర్మన్ ధీరజ్ జి. హిందూజ సానుకూలంగా బదులిచ్చారు.మల్లవల్లి ప్లాంట్ లో తమ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ తయారు చేయడం లక్ష్యమని తెలియజేశారు. ప్లాంట్ లో కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం అవుతుందన్నారు. ఈ విషయంలో సహకరించాలని ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. ఈ విషయం పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ తో సంస్థ మేనేజ్మెంట్ టీమ్ కలుస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ప్లాంట్‌ను పునరుద్ధరించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మద్దతు ఇవ్వడానికి ఆసక్తి గా వున్నట్లు తెలిపారు.

## ప్రధానికి ముఖ్యమంత్రికి మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటాం

- టిడిపి దళిత నాయకులు సోమవరపు హజరత్
- మంద కృష్ణ మాదిగ కృషి అభినందనీయం...వీరాస్వామి



**చేజర్ల ఆగష్టు 02 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు సోమవరపు హాజరత్ ఆధ్వర్యంలో పూల మాలలు వేయడం జరిగినది. ముందుగా గ్రామ దళితవాడ నుండి బస్టాండ్ వరకు దళితులతో బారీ సమూహం మధ్య ర్యాలీగా కొనసాగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల దళిత నాయకులు సోమవరపు హజరత్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం కృషి ఫలించిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని



ఊరు ఊరు ఊరు వాడ వాడ పల్లెకు వ్యాపించేలా మాదిగ రిజర్వేషన్ కొరకు అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు.జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఏబిసిడి ఎస్సీ వర్గీకరణకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చారు. ఆదిశగానే సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో దేశ ప్రధానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి మాదిగ జాతి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని దళితులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే శుక్రవారం చేజర్ల గ్రామంలో పెద్ద ఎత్తున దళిత నాయకులతో సంబరాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు ఆత్మకూరు వీరాస్వామి ఆత్మకూరు పుల్లయ్య ఆత్మకూరు రవి ఆత్మకూరు అర్జున్ భూలోకం రమేష్ పాతపాడు శీనయ్య వారితోపాటు పలు గ్రామాల నుండి వచ్చిన దళిత సోదరులు అందరూ కలిసి పాల్గొన్నామని పేర్కొన్నారు.


In the Court of
The Prl. Junior Civil Judge
At Vijayawada
O.S. 558/2019
Between :-
Kollipara Nagamani
... Plaintiff
And
Siripurapu Seetha Rambabu
... Defendant
To
Siripurapu Seetha Rambabu, S/o. Vinaya Babu, R/o. P.No. 2, 3rd Floor, Lohia Towers, Patamata, Vijayawada - 10.
Please take Summons that the above Suit filed against You and the same is posted on 21-8-2024 for your appearance.
Therefore You are hereby directed to appear on 21-8-2024 at 10-30 A.M. either in Person or through Your Advocate before the Hon'ble Court and in default the matter will be decided exparte.
Hg. Dt. 21-8-2024
(By Court Order)
Koganti Nageswara Rao
Advocate
Sarada Towers,
Governorpet, Vijayawada-2
2-8-2024


## విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రిల్లింగ్ ఖాజాకు ఘనసన్మానం.



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తప్రభ)**వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ ఖాజా సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.సామినేని ఉదయభాను జన్మదిన వేడుకల్లో భాగంగా జగ్గయ్యపేటలో సొంత నిధులతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ ఖాజాను విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి సతీమణి ఫౌండేషన్ చైర్మన్ విమలభాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ డ్రిల్లింగ్ పనులు చేస్తూ తనకు ఉన్న దానిలో పలువురికి సేవా కార్యక్రమాలు చేస్తూన్న ఖాజా సేవలు అభినందనీయమన్నారు. ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటుచేసి ఆపదలో ఉన్నవారికి ఆసుపత్రికి చేరుస్తూ ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. వృద్ధులైన భవన నిర్మాణ కార్మికులకు సొంత నిధులతో పెన్షన్ ను అందిస్తున్నారని చెప్పారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవడం గొప్ప విశేషం అన్నారు.

## దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతా దారులకు న్యాయం చెయ్యండి

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు బృందం

జిల్లా కలెక్టర్ సృజన కి వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన... ది దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖాతా దారులకు న్యాయం చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ సృజన కి నగర సీపీఐ కార్యదర్శి జి కోటేశ్వరరావు బృందం వినతిపత్రం అందజేశారు. ఎంతోమంది పేద, మధ్య తరగతి వారి ఆర్థిక స్థితిని పెంపుదలకు ఉపయుక్తమైనది. ఇటువంటి బ్యాంకు పై నమ్మకంతో అనేకమంది ఈ బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసుకున్నారు. డిపాజిట్స్ కాలపరిమితి ముగిసినప్పటికీ 29- జులై 2022 తారీకు నుండి ఆర్ బి ఐ వారి డైరెక్షన్ మేరకు వారికి డబ్బులు చెల్లించకపోవడంతో డిపాజిట్ దారులు వారి పిల్లల వివాహాలు, చదువులకు ఉపయోగపడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ వినతిపత్రం లో పేర్కొన్నారు. అందరికీ చెల్లించవలసినది సుమారు రూ 57 కోట్ల 45 లక్షల గా తెలియ వస్తున్నది.దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ వారు ఈ బ్యాంకుకు సంబంధించిన డబ్బులు ఇతర బ్యాంకులలో సుమారు 64 కోట్ల 92 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్టుగా తెలుస్తుంది. సదరు మొత్తం విత్ డ్రా చేసి దుర్గా కోపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ పొదుపు దారులకు చెల్లించవచ్చని కోటేశ్వరరావు చూసించారు. అలాగే ఇళ్లపై దుర్గా కో-పరేటివ్ బ్యాంక్ నుండి లోన్లు తీసుకున్న పేద, మధ్య తరగతికి చెందిన వారే గనుక వారు తీసుకున్న అప్పు మొత్తాలను సకాలంలో చెల్లించకపోవడంతోఆనాటి పాలకవర్గం లోను నగదు రికవరీ విషయం లో అశ్రద్ధ వల్ల వడ్డీలకు వడ్డీలు విధించటంతో లోను దారులు వారు తీసుకున్న అప్పు మొత్తాలను చెల్లించలేకపోయారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా కరోనా విపత్తు రావటంతో ప్రజల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్న అవటంతో "మూలుగే నక్క మీద తాటిపండు" పడిన చందంగా ప్రజల ఇబ్బందులు మారాయి. సుమారు 1100 మంది ఇళ్లపై లోన్ తీసుకున్న వారి నుండి దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంకు వారి కి 43 కోట్ల 45 లక్షల రావలసినట్టుగాను ఈ మొత్తం పై వడ్డీ సుమారు రూ 200 కోట్లు రావాల్సినట్లుగా రికార్డుల చెబుతున్నాయి. అప్పు కంటే వడ్డీ ఐదు రెట్లు ఉన్నట్లుగా వుందని వివరించారు.. ఈ ఇబ్బందుల వలన వడ్డీల పైన కొంత మినహాయింపు ఇవ్వమని లోను తీసుకున్నవారు అనేక సమయాలలో బ్యాంకు యాజమాన్యంనకు తమ ఇబ్బందులు తెలియజేసుకోవడం జరిగింది .ఆ మేరకు ఆర్ బి ఐ వారు కూడా కాంప్రమైజ్ సెటిల్మెంట్ చేసుకునేందుకు ఆగస్టు 22 సంవత్సరంలో మాస్టర్ సర్కులర్ ఇచ్చారు. అలా నామమాత్రపు వడ్డీతో కాంప్రమైజ్ సెటిల్మెంట్ చేసినట్లయితే లోను తీసుకున్న వారు సక్రమంగా వారు తీసుకున్న అప్పు మొత్తాలను చెల్లించ గలుగుతారు. 2018 నుండి 22 వరకు ఈ బ్యాంకులకు సేల్స్ ఆఫీసర్ కూడా లేరు లోను తీసుకున్న వారిని సక్రమంగా చెల్లించమని అడిగే నాధుడు లేకపోవడం ,తీసుకున్న వారు ఇబ్బందులు వలన చెల్లించకపోవడంతో చెల్లించవలసిన మొత్తం విపరీతంగా పెరిగిపోయాయని జి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్ కి వివరించారు. కావున లోను తీసుకున్న వారికి కాంప్రమైజ్ సెటిల్మెంట్ చేసినట్లయితే వచ్చే మొత్తాలతో మొత్తం డిపాజిట్ దారులకు చెల్లించవచ్చును, అలాగే ఇళ్లపై అప్పు తీసుకున్న పేద, మధ్యతరగతి వారికి ఉపశమనం కలగడంతో పాటు వచ్చే మిగులు ఆదాయంతో బ్యాంకు తన స్థిరత్వం నిలబెట్టుకోగలుగుతుందన్నారు.ది దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిట్ దారులకు, లోనీలకు న్యాయం చేయాలన్నారు. కలెక్టర్ శ్రీమతి జి.సృజనా కి వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు వీరభద్రరావు వున్నారు.

## మంత్రి ఆనం సమావేశానికి తరలిరండి

మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు



**అనుమనముద్రంపేట ఆగష్టు 02 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి శనివారం నిర్వహించే ఏఎస్ పేట మండల టిడిపి నాయకుల సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు కోరారు శనివారం మధ్యాహ్నం3.30 గంటలకు పెరుమాళ్ళపాడు లోని"ఆనం వారి గార్డెన్స్"నందు ఏ యస్ పేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో నిర్వహించే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. కావున మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల టీడీపీ నాయకులు పాల్గొనాలని తెలిపారు.

## గత ఐదేళ్లల్లో ఆశా కార్మికులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ ఆగస్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లల్లో ఆశా కార్మికుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల వివరాలు తెలియజేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ను ప్రశ్నించారు. అలాగే ఆశా వర్కర్స్ కి సంబంధించి పలు ప్రశ్నలు అడగటం జరిగింది. వీటికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ బదులిచ్చారు. ఎపిలో నియమించబడిన ఆషా వర్కర్స్ సంఖ్య జిల్లా వారీగా తెలపాలని అడగ్గా, 2024 మార్చి 31నాటికి రాష్ట్రంలో మొత్తం 42,518 ఆషా వర్కర్స్ (జాతీయ ఆరోగ్య మిషన్, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ రిపోర్టు ప్రకారం). నియమించబడినట్లు తెలిపారు. అలాగే కేంద్రం ఆషా వర్కర్స్ నియమాకానికి సంబంధించిన వివరాలు కేంద్రం వద్ద వుండవని చెప్పారు.ఇక గత ఐదేళ్లలో ఆషా వర్కర్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం మేరకు కంటి,ఈ.ఎన్.టి., అత్యవసర సేవ వైద్య సేవలు, ప్యాలియేటివ్ కేర్ వంటి సేవల్లో శిక్షణ పొందినట్లు తెలియజేశారు.ల

## తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

### శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తప్రభ)**పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది అన్నారు. తల్లిపాలతో బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి మంచి పోషణ లభిస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు, బాలికలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పరంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు మరియు అధికారులు పాల్గొన్నారు.

## గొల్లమూడి ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తప్రభ)**గోల్లమూడి ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం గొల్లమూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన గొల్లమూడి ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురై మూత పడిపోయింది రైతులకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతుంటే దీనిపై స్పందించిన గొల్లమూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు తమ సొంత ఖర్చుతో రిపేరు చేయించి గురువారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు సంతోషం వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామంలో స్థానిక నేతలతో కలిసి గ్రామంలోని అర్హులైనటువంటి అందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు.

## తీయని భాష తెలుగు




మధురమైనది తెలుగు
జీవితాలకు వెలుగు
వినిన మోదము కలుగు
ఓ వెన్నెలమ్మ!
భాషలందున ఘనము
పరిమళించే వనము
తెలుగు భాషే జయము
ఓ వెన్నెలమ్మ!
తెలుగు వీడిన నాడు
దాపురించును కీడు
జీవితమగును మోడు
ఓ వెన్నెలమ్మ!
తెలుగు సంపద మనకు
జీవితాంతము వరకు
తల్లి భాష మరువకు
ఓ వెన్నెలమ్మ!
అందమైనది తెలుగు
జీవితాలకు గొడుగు
దేవ రాయలనడుగు
ఓ వెన్నెలమ్మ!
తెలుగునందే మోజు
పెంచుకుంటే రోజు
నీకు నీవే రాజు
ఓ వెన్నెలమ్మ!

-గద్వాలసోమన్న
9966414580

## సాగర్ సేతు యాప్ పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ వ్యాప్తంగా సాగర్ సేతు యాప్ అమలు, వాడుతున్న వారి వివరాలు రాష్ట్రాల వారీగా కావాలి? అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగర్ సేతు యాప్ పరిచయం చేయటానికి నిర్వహించిన వర్క్ షాప్ వివరాలు తెలియపర్చాలని పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, వైజాగ్ ఎంపి శ్రీభరత్ తో కలిసి కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాలు మంత్రి సర్బానంద సోనోవాల్ ను ప్రశ్నించారు. అలాగే సాగర్ సేతు యాప్ పలు ప్రశ్నలు అడగటం జరిగింది. వీటికి కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాలు మంత్రి సర్బానంద సోనోవాల్ బదులిచ్చారు. దేశంలోని 13 ప్రధాన నౌకాశ్రయాలు, 41 ప్రధానేతర నౌకాశ్రయాలను సాగర్ సేతు యాప్ కింద వున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సాగర్ సేతు యాప్ కి 21 వేల మంది వినియోగదారులు వున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ సంఖ్య 8 6 వున్నట్లు గా తెలిపారు. ఈ సాగర్ సేతు యాప్ ఎపిలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కృష్ణపట్నం పోర్ట్, అదాని గంగవరం పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, కాకినాడ ఆంకరేజ్ పోర్ట్, కాకినాడ డీప్ వాటర్ పోర్ట్ (కె డి డబ్ల్యూ పి), రవ్వ పోర్ట్ (టెర్మినల్) లో వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ సాగర్ సేతు యాప్ మృత్య కారులకి చాలా ఉపయోగంగా వుంటుందని వివరించారు. ఇక ఎగుమతి, దిగుమతి చేసుకునే వ్యాపారస్తులకి ట్రాకింగ్ విషయంలో రియల్ టైమ్ చూపిస్తుందన్నారు. సాగర్ సేతు హెల్ప్‌డెస్క్ బృందం 24/7 గంటలు పనిచేస్తుందని వివరించారు.

## 'తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరం" ఎంపీడీవో శంకరయ్య



**అడ్డగూడూరు :ఆగస్టు 2 (వార్త ప్రభ)**అడ్డగూడూర్ అంగన్వాడి 1 వ సెంటర్లో ఎంపీడీవో అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య , మరియు అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు అమృత హారం, తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏది లేదని, శిశు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని , అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు ఆరు నెల వరకు ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలుపెట్టాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత, హెల్త్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, సోమనాగేశ్వరి, మల్లమ్మ, ఏఎన్ఎంలు ఆశలు, తల్లులు బాలింతలు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**వలిగొండ:ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత 30 సంవత్సరాల కల ఎస్సీ రిజర్వేషన్లకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ,సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్,పల్లెర్ల నరసింహ,రాచకొండ కృష్ణ,లోడే లింగస్వామి,వైసొల్ల మత్స్యగిరి,దయ్యాల వెంకటేశం,మందుల నాగరాజు,ఎదురుగట్ల వెంకటేశం,బుంగమట్ల మహేష్ ,రేవూరి అమరేందర్,దంతూరి అరుణ్,పాతకోట నరేష్,మురళి,శ్రీశైలం,పెద్ద కిట్టు, రమేష్,జంగయ్య,కీర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకురాలు కొడాలి అపర్ణ మృతి



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తప్రభ)**బిజెపి సీనియర్ నాయకురాలు జిల్లా బిజెపి మహిళామోర్చా మాజీ ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యురాలు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలు కొడాలి అపర్ణ నేటి శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వర్గస్తులయనారు. పట్టణం లో ప్రఖ్యాత వైద్యులు కీ.శే. కొడాలి నాగేశ్వరరావు నాలగవ కోడలు అపర్ణ గత 15 సంవత్సరాలనుండి బిజెపి లో క్రియశీలకంగా పనిచెస్తూ రాష్ట్ర బిజెపి నాయకుల మన్నలను పొందారని. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి మహిళలను పార్టీకి అకర్షితులను చేసె వారని. వీరి భర్త కొడాలి మల్లికార్జున ప్రసాద్ కుడా జగ్గయ్యపేట బిజెపి అధ్యక్షులుగా పనిచెసారని. జిల్లా బిజెపి ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనరుగా పనిచేస్తున్నారని. అపర్ణ జగ్గయ్యపేట పట్టణ బ్రహ్మణ సంఘ మహిళా అధ్యక్షురాలుగా విశిష్ఠ సేవలను అందిస్తున్నారని బీజేపీ నాయకులు తెలియజేసారు. గత కొద్ది నెలల నుండి అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారని.వారి మరణం పార్టీకి తీరనిలోటని, వారి కుటుంబ సభ్యులు ఈ విషాదంనుండి కొలుకొవాలని భగవంతుని ప్రార్ధిస్తున్నామని .వారి మరణం పట్ల జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ప్రగాఢ సానుభూతి ని ప్రకటిస్తుందని. వారి మరణం బిజెపి పార్టీ కి తీరనిలోటని నాయకులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 9-00 లకు అంత్యక్రియలు మొదలగునని వారు తెలియజేసారు.

## సర్పవరం సిఐగా పెద్దిరాజు



**కాకినాడ రూరల్ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ మండలం సర్పవరం పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి.పెద్దిరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కాకినాడ సర్పవరం జంక్షన్ లోని సర్పవరం పోలీసు స్టేషన్ లో పెద్దిరాజు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సర్పవరం పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టరుగా ఉన్న వైర్ కే శ్రీనివాసులు ఏలూరు వేకెన్సీ రిజర్వుకు పంపించారు. నూతన సీఐ పెద్దిరాజును సర్పవరం పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు -ఎస్సై మహాలక్ష్మణుడు.



**వీరులపాడు:-ఆగస్టు 2(వార్తాప్రభ ప్రతినిధి)**పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహాలక్ష్మణుడు హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రానికి ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నందిగామ పరిధిలో ఇసుకను లోడ్ చేసుకున్న ట్రిప్పర్ డ్రైవర్లు వారికి కేటాయించిన రూట్ మ్యాప్ ప్రకారం మాత్రమే వెళ్లాలని అలా కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా గ్రామం వైపు వెళ్తే పోలీసులు అటువంటి వాహనాన్ని సీజ్ చేస్తారని తెలిపారు.సరైన బిల్లు లేకుండా ఇసుకను రవాణా చేసిన అటువంటి వాహనాలను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు



**కంకిపాడు ఆగస్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరలో చేపడుతున్నట్లు పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గానికి కేటాయించిన నిధులను మండలాల వారీగా గ్రామపంచాయతీ పరిధిలో అత్యవసరంగా చేయవలసిన పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి పనులు చేపడతామని తెలియజేశారు. పశువులు, గొర్రెలు ,కోళ్ల ఫారాలు పెంచే రైతులకు సబ్సిడీపై రుణాలు తెలుగుదేశం ప్రభుత్వం అందచేస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని తెలియచేశారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రవీంద్ర ,దేవినేని రాజా, యలమంచిలి కిషోర్ బాబు, కే శివయ్య, శివరామకృష్ణ, పులి శ్రీను, జయప్రకాష్ , వెంకట్, విక్రమ్, పి రాజా, కొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ.ఎం.పి. ఏ. సర్వసభ్య సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్యేలకు ఆహ్వానం



**మైలవరం,ఆగష్టు 02 (వార్తాప్రభ)** ఈనెల 5వ తారీఖు మైలవరంలో జరుగునున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏ.పి.ఏం.పి. ఏ.) సర్వసభ్య సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమాచార శాఖ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని హాజరు కానున్నారు. ఆత్మీయ అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మరియు గౌరవ అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ,నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ,, తిరువూరు శాసనసభ్యులు కొలికపుడి శ్రీనివాస్, ద్వారకా తిరుమల చైర్మన్ సుధాకర్ రావు లు హాజరు కానున్నారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాఖమూరి మల్లికార్జునరావు నేతృత్వంలో ఏపీఎంపీఏ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పసుపులేటి చైతన్య , జిల్లా ముఖ్య నాయకులు బొడ్డు విజయ్ ల పర్యవేక్షణలో జిల్లా ముఖ్య నాయకులు మెటికల శ్రీనివాస్ రావు, మరకాల గోపి, వీసం సురేష్ బాబు మరియు అసెంబ్లీ అధ్యక్షులతో కలిసి ఆహ్వాన పత్రికలు అందచేయటం జరిగింది.

## ఘనంగా ఉదయభాను జన్మదిన వేడుకలు.



**జగ్గయ్యపేట ఆగస్టు 2 (వార్తప్రభ)**మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధులు వేలాదిగా తరలివచ్చి సామినేని ఉదయభానుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు కేకులు కట్ చేయించి స్వీట్స్ పంచారు. అలాగే పెన్నులు పుస్తకాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొంతమంది సామినేని ఉదయభాను దంపతులను గజమాలలు, శాలువాలతో సత్కరించారు. అలాగే పట్టణంలో వివిధ కూడల్లో అభిమానులు బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులతో ర్యాలీగా మున్సిపల్ కార్యాలయంకు చేరుకొని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. అలాగే రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు పాల్గొని ఉదయభాను కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు అనేకమంది ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

**భారీ గజమాలతో సత్కరించిన మైనార్టీ నేతలు** వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షేక్ జుబేర్, పటాన్ ఫిరోజ్ ఖాన్, అక్బర్ ఖాన్, ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గజమాలతో ఉదయభాను దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మైనార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించాలి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు క్రీడాల్లో మరింత రాణించేందుకు కృషి చేయాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రీమియం లీగ్ పోటీలను చిట్టా అమర్‌సుధీర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల క్రీడల్లో మంచి క్రీడాకారులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ నెల 12వ తేదీ వరకూ పోటీలు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కే రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు. క్రీడావిభాగాధిపతి ఎం విక్టర్‌జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి



**వలిగొండ:ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ ఎస్.కె హమీద్ పాష తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిల్లో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్,మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత,ఏఎన్ఎం శ్రీలక్ష్మి, లెక్షరర్లు స్వప్న,విజయ్, మురళీ,సురేష్,సైదాస్,గోపి,మృదుల,బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సమస్యలపై పోరాటం చేయాలి..



**వలిగొండ:ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వలిగొండ పట్టణానికి చెందిన గంధమల్ల బాలయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు మంటి లింగయ్య,నాయకులు మంటి రమేష్, ఎక్కలదేవి శ్రీనివాస్, గంగదారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బందరు మండలంలో తల్లిపాల వారోత్సవాలు

● తల్లిపాలే ఇస్తామంటూ తల్లుల ప్రతిజ్ఞ



**మచిలీపట్నం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** బందరు మండలంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు రెండవ రోజు శుక్రవారం విజయవంతంగా కొనసాగాయి. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని బోట్లవాని పాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆరు నెలల నిండేవరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇస్తామని తల్లులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పసి పిల్లలకు తల్లిపాలు అందివ్వడం వల్ల వనగూరే ప్రయోజనాలను పలువురు తల్లులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని నాగరత్నం అంగన్వాడీ కార్యకర్త పేపటి ఉమాసుశీల ఆశా వర్కర్ ఓం కాళీ కుమారి గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే సెక్టార్ పరిధిలోని సత్రవపాలెం గోకవరం పెదపట్నం గొల్లగూడెం పొతేపల్లి గోపువాని పాలెం కానూరు తపసిపూడి పంచాయతీలలోని అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

# ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలు





**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో శుక్రవారం ఆ స్కూల్ డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లి నాగే శ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తో కలిసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పింగళి వెంక య్య దేశానికి అందించిన సేవలు మరువరానివని కొనియాడారు. అనంతరం విద్యార్ధినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు డైరెక్టర్ కొల్లి సర్టిఫికెట్స్ అందచేశారు.

# యల్ బి.ఆర్.సి.ఈ లో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**మైలవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావటానికి పింగళి వెంకయ్య చూపిన ప్రతిభ, ఆయన చేసిన వ్యవసాయ పరిశోధన గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను, వాటి రంగుల విశిష్టత తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి. శివహరిప్రసాద్ ప్రసంగిస్తూ పింగళి వెంకయ్య విద్యాభ్యాసం,స్వాతంత్రంలో అందించిన సేవలు, సమయం స్ఫూర్తిని అలాగే జెండా రూపకల్పనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# శాఖాంబరిగా దర్శనం ఇచ్చిన సంత చెరువు వద్ద గల కనకదుర్గమ్మ



**కాకినాడ, ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కాకినాడ నగరం సంత చెరువు జ్యోతుల మార్కెట్ వద్ద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు శాకంబరిగా దర్శనం ఇచ్చారు. అమ్మవారిని కాకినాడ నగరంలో భక్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని,అలాగే అమ్మవారికి కూటమికి చెందిన పలువురు టిడిపి,జనసేన,బిజెపి, నాయకులు కార్యకర్తలు అమ్మవారి శాఖాంబరిగా అలంకరణ చేసేందుకు భక్తుల నుంచి కూరగాయల,ఆకుకూరలు, పళ్లు,వగైరా సమకూర్చారని ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్,టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు పైడా కృష్ణ మోహన్, చెక్కా రమేష్, జొన్నాడ వెంకటరమణ, ఆలయ మాజీ చైర్మన్ జొన్నాడ చినబాబు, తదితరులు దర్శించుకున్నారు, ఆలయంలో ఏర్పాట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ తోట సుధీర్, పినిశెట్టి చిన్న,28,వార్డు ఇంచార్జి రెడ్నం సత్తి బాబు, 29వార్డు అమలగంటి బలరాం,సిరియాల రాము,నెల్లి వెంకట రమణ, దొడ్డి వీరేంద్ర,చెల్లూరి సత్యనారాయణ, దారాప్రసాద్,గుర్రాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాన్ లోకల్ ఆవులు వస్తున్నాయి!



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వందకు పైగా ఆవులు ప్రధాన రహదారిపై ముఖ్య కూడలిలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డివైడర్ల పక్కన ఆవులు ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అంతేగాక రోడ్డు ప్రమాదంలో గతంలో ఒక యువ ఇంజినీరు మరణించడం జరిగింది. ఇప్పటివరకు ఈ ఆవులు స్థానికంగా నివాసం ఉంటున్న వారి ఆవులుగా కొందరు చెప్పడం జరుగుతుందని వాస్తవానికి తెలంగాణ ప్రాంతం నుండి కొందరు ఆవులను తీసుకువచ్చి ఇక్కడ వదిలివేసినట్లుగా తెలుస్తోంది. అధికారులు ప్రజాప్రతినిధులు విచ్చలవిడిగా తిరిగే ఆవులను యుద్ధ ప్రాతిపదికన గోశాలలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఒక డిమాండ్ వినిపిస్తుంది.

# గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



**కంకిపాడు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని 5వ అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్. అన్నామని ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రపంచ తల్లిపాలు వార్చవాల్లో భాగంగా ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతి అంగనవాడి కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు బాలింతలు పోషకాహారం ఏ విధంగా తీసుకోవాలి దాని ద్వారా శిశు ఎదుగుదల మరియు తల్లిపాలు విశిష్టత గురించి వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని దాని వల్ల వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది లతా తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల్లో ఓటర్ల జాబితాలు రెడీ చేయండి

● సీఈఓ లకు డిసిఓ ఆదేశం



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో లాగా నామినేటెడ్ విధానానికి స్వస్తి పలికేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. డిసెంబర్ లోపు పర్సన్ ఇన్చార్జిల కాలపరిమితి ముగియనుంది. ఈలోగానే ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సాకర్ శాఖ అధికారులు మాత్రం తమ పని తాము చేసుకుని వెళ్ళిపోతున్నారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితాలు తయారు చేయాలని సంఘాలకు ఆదేశాలు జరీ చేశారు. ఓటు హక్కు కలిగి ఉండాలంటే అందుకు సంబంధించిన నియమ నిబంధనలను కూడా ఆయా సంఘాల సీఈఓ లకు అవగాహన కలిగే విధంగా తగు సూచనలు ఇచ్చినట్లు జిల్లా సహకార శాఖ అధికారి చంద్రశేఖర రెడ్డి వార్తాప్రభ కు చెప్పారు. సెప్టెంబర్ నెలలో ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని కూడా ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 213 సహకార సంఘాలు ఉన్నాయి. డి సి ఓ ఆదేశాలతో సీఈఓ లు ఓటర్ల జాబితా తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. సంఘ పరిధిలో వ్యవసాయ భూమి ఉండి 300 రూపాయలు షేర్ ధనము కలిగి ఉన్న వారికి ఓటు హక్కు ఉంటుంది. భూమిలేని వారైతే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి 12 నెలల ముందుగానే 10 వేల రూపాయలు డిపాజిట్ చేసి ఉండాలి.

# ఆమోదయోగ్యమైన ప్రతిపాదన ఎంపిక చేస్తాం: కలెక్టరు మహేష్



**అమలాపురం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ కు సంబంధించి మూడు ఎలైన్మెంట్ ప్రతిపాదనలు ఉన్నాయని వీటిపై రైల్వే ఓఎన్జీసీ,గెయిల్, ఆర్ అండ్ బి జలవనరుల శాఖ స్థానిక ప్రజానీకం,ప్రజా ప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులతో సంప్రదింపులు పూర్తిస్థాయిలో జరుపుతూ అందరికీ ఆమోదయోగ్యమైన ఒక ఎలైన్మెంట్ ప్రతిపాదనను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, రహదారులు,భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్ ఎలైన్మెంట్ ప్రతిపాదనలపై జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ తో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ 57.21 కిమి మేర రూ. 21. 20 కోట్లతో మంజూరు అయిందని దీనిలో 75 శాతం కేంద్రం వాటాగా మిగిలిన 25 శాతం రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయించారని తెలిపారు. కోటిపల్లి – అమలాపురం రైల్వే లైన్ కు సంబంధించి పూర్తి స్థాయిలో ఇప్పటికే సేకరించిన భూములను ఒక నెల వ్యవధిలో రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. 2004లో ఒక ఎలైన్మెంట్ 2023 నవంబర్లో రెండవ ఎలైన్మెం ట్ ఏడాది జూలైలో మూడవ ఎలైన్మెంట్ రూపొందించారని వీటన్నిటినీ క్రోడీకరించి అన్ని విధాలుగా ఆమోదకరమైన ఒక ఎ లైన్ మెంట్ ను రెండు నెలల కాలంలో అక్టోబరు మొదటివారం నాటికి రూపొందించి సమర్పించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.నిషాంతి, డిప్యూటీ తహశీల్దారు చిన్నబాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారమే పారిశుద్ధ్య పనులు చేపట్టండి

## - డిపివో ఎన్ వి ఎస్ ప్రసాద్ యాదవ్

● జి.కొండూరులో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన డిపివో ● చెత్త నుంచి సంపద సృష్టించండి ● కంపోస్టు ఎరువు తయారు చేసి రైతు లకు విక్రయించండి ● వెల్లటూరులో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు ను సందర్శించిన ప్రసాద్ యాదవ్





**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** షెడ్యూల్ ప్రకారమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారి నాగనబోయిన వెంకట శివ ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రమైన జి.కొండూరు, వెల్లటూరు గ్రామాలను శుక్రవారం సందర్శించి పారిశుద్ధ్య పనులు, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు పరిశీలించారు. అనంతరం డిపివో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు తో చర్చించి పలు సూచనలు చేశారు. గ్రామాలలో ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి పొడి చెత్తను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు కి తరలించి సంపద సృష్టించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి ని వినియోగంలోకి తీసుకువచ్చి సంపదను సృష్టించాలని అన్నారు. డోర్ టు డోర్ వెళ్లి క్లాప్ మిత్రాలు తో తడి చెత్తా,పొడి చెత్త సేకరించి నాడెప్ పిట్స్ లలో నింపి తదుపరి కుళ్ళిన ఎరువును వానపాము ల ద్వారా కంపోస్టు ఎరువు తయారు చేసి చుట్టు ప్రక్కల రైతులకు విక్రయించ డం ద్వారా పంచాయతీ కి కొంత ఆదాయాన్ని సమకూర్చవచ్చన్నారు. గ్రామాలలో జూలై 31నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు నిర్వహించే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. నిధుల లభ్యతను బట్టి దశలవారీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, వెల్లటూరు గ్రామ సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, మండల ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి భారతి, గ్రామ సచివాలయం గ్రేడ్ 5 సెక్రటరీలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

● జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ



**ఎమ్మిగనూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ గూర్చి సుప్రీం కోర్టు నిన్నటి దినమున ఏడుగురు ధర్మాసనం ఆయా రాష్ట్రాలే చేసుకోవాలని తీర్పు ఇవ్వడంతో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ బైక్ ర్యాలీని హాలహర్వి నుండి ఎమ్మిగనూరు టౌన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి,ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఏబిసిడి వర్గీకరణ వర్గాలుగా విడిపోయి విద్య,వైద్య, ఆరోగ్య,ఉపాధి,రాజకీయ అవకాశాల్లో వెలుతురుని తీసుకోరావడం జాతి ఆత్మగౌరవం బతికిందని,నా జీవితం ధన్యమైందని మాట్లాడి రాబోయే రోజుల్లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల కొరకు కూడా పోరాటం చేస్తామని మాట్లాడి మాల సోదరులు వర్గీకరణ అయిందని అదర్య పడకండి అన్నదమ్ములుగా ఉండే అన్నదమ్ములు విభాగాలుగా పంచుకున్నాము. చేయి చేయి కలిపి రాజ్యాధికారం కోసం నడుము బిగించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్నం మాదిగ,జిల్లా కన్వీనర్ గ్రంధాల మనికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం మాదిగ జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండల అధ్యక్షులు శవాలమంచిబాబు జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండలం ఇన్చార్జి చిలుకూరు చిన్న కొత్త మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు సేవలు శాంతిరాజు సేవల సత్యానందం జేబీ మెంబర్స్ గోనెగండ్ల మండల నాయకులు పుట్ట పాశం సోమన్న,కులమాల రత్నమయ్య, టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మద్రి దావీదు, మాజీ సర్పంచ్ చంద్రకళ దాస్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆల్ ఆర్ వి గార్లదిన్నె మూగతి నందవరము మాచపురం నాగలదిన్నె ఎమ్మిగనూరు టౌన్, పూల చింత గురజాల కనకవీడు, గుడికల్ కందనాతి కడిమెట్ల, హాలహర్వి గ్రామ నాయకులు జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ ఉపాధ్యక్షులు హనుమంతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు నరసింహులు అజయ్ బాబు ఈరన్న ప్రకాష్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్ద కడబూరు మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ, పెద్ద కడబూరు మండల ఇన్చార్జి రవికుమార్ మండల నాయకులు బుజ్జప్ప, ఆదాము, కౌతాలం మండల నాయకులు రేవన్న, కోసిగి మండలం నాయకులు రాజేష్, జై భీమ్ ఎంఆర్పిఎస్ మంత్రాలయం మండల కన్వీనర్ గుండు పోగుల డేవిడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోడూరు లో ఎబెట్ పిచికారి



**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కోడూరు గ్రామం లో ఆ గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మురుగు నీటి కాలువలు ,కచ్చా డ్రైనేజీ లలో దోమల నివారణ మందు(ఎబెట్ ) పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైడమ్మ తల్లికి ఆషాడం సారె సమర్పించిన కొత్తపేట మహిళలు



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక ఒకటో వార్డ్ కు చెందిన మహిళలు శుక్రవారం నాడు పైడమ్మ అమ్మవారికి ఆషాడసారి సమర్పించారు విజయ గణపతి ఆలయం నుండి మేళ తాళాలతో ఊరేగింపుగా కొత్తపేట పురవీధులు తిరుగుతూ గ్రామదేవత పైడమ్మ తల్లికి ఆషాడ సారే సమర్పించారు. సుమారు 70 మంది కొత్తపేట మహిళలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీరవల్లిలో తల్లిపాల వాత్సవాలు




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ అంగన్వాడీ 6వ సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు / బాలింతలు / తల్లులు ఇతరులకు ANM సిహెచ్ కమలకుమారి, అంగనవాడి వర్కర్ హేమలత తల్లి పాలు ప్రాముఖ్యత గురించి వివరించి తెలియజేసారు. ఓ గుక్కెడు తల్లి పాలు మొదడు బాగా పనిచేస్తుంది. తల్లి పాలు అతి ప్రియమైన ఆహారం. తల్లి పాలు తల్లి బిడ్డల మద్య – ప్రేమాను రాగం ఎక్కువ మంది కాన్పు కాన్పుకు – ఎడరు వస్తుంది. తల్లి పాలు వలన బిడ్డకు. మంచి ఆరోగ్యం ఆనందం. మంచి జ్ఞానవంతుడు అవుతారు. కాబట్టే బిడ్డలకు తల్లి పాలు తప్పని సరిగా త్రాగించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సి హెచ్ కమలకుమారి అంగన్వాడీ వర్కర్ హేమలత , ఆశా వర్కర్ రజినీ,సమాధానం, విజయకుమాథి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి కి నివాళులు



**కృత్తివెన్ను,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి సీనియర్ ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ధర్మ చక్రం తో కూడిన త్రివర్ణ పతాకాన్ని22 జులై 1948 న భారత జాతి స్వీకరించినదని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో హెచ్ ఏం ఏసు పాదం, విజయ్ కుమార్,రాజ్య లక్ష్మి, యేసు బాబు, రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, సి ఆర్ పి సోమశేఖర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంతం ఆధ్వర్యంలో జనవాణి



**కాకినాడ రూరల్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలు వింటూ...వాటిని పరిష్కరిస్తూ...జనవాణి కార్యక్రమం కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు పంతం నానాజీ ఆదేశాల మేరకు వలసపాకల గంగరాజు నగర్ రోడ్ నెం1లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఉజనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు పంతం సందీప్ పాల్గొని బాధితులు నుండి అర్జీలు, వినతులు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి ఆ వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరారు.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం -గుడివాడ లో నూతన యాగ, యజ్ఞ శాలలు ప్రారంభం..



**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలోని కాలక్షేప మండపం వద్ద గుడివాడ పట్టణ వైదిక స్మార్త పురోహితుల సంఘం ఆధ్వర్యంలో లక్ష 25 వేలతో నిర్మాణం పూర్తి చేసుకున్న యాగ, యజ్ఞశాల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హెూమ, యజ్ఞ పూజల్లో దేవస్థాన ఈవో షణ్ముగ నటరాజన్, పలువురు పురోహితులు పాల్గొన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ పురం యొక్క హితం కోరుతూ.. పురోహితులు చేసే కార్యక్రమాలకు దేవస్థానం తరుపున తాము అన్ని విధాలుగా సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఈవో షణ్ముగం అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితుల సంఘ పెద్దలు భైరవభోట్ల విజయకుమార్, దేవుల్లపల్లి శ్రీనివాస శాస్త్రి, దేవరకొండ శేషఫణి శర్మ, బొర్రా సుబ్రహ్మణ్యం పలువురు పురోహితులు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) ::** గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా హాస్పిటల్ ఓపి రిజిస్టర్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే.. సక్రమంగా మందులు అందుతున్నాయా లేదా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఇటీవల గర్భిణీ స్త్రీ మృతి చెందడంతో.. ఆ విషయమే వైద్యుల వివరణను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. గైనకాలజిస్ట్ వార్డులో అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి. పరీక్షలు చేయించుకునేందుకు హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. చికిత్సలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన, హాస్పటల్లో సమస్యలు తలెత్తిన ప్రజా వేదిక తన కార్యాలయం దృష్టికి తీసుకువస్తే తక్షణ చర్యలు తీసుకుంటామంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. హాస్పటల్లో ఉన్న పూర్తిస్థాయి సమస్యలను లిఖితపూర్వకంగా రాసి తను దృష్టికి తీసుకువస్తే.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సూపరిండెంటెంట్ ఇందిరా దేవితో ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని.. ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు, చికిత్సలు అందించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండడంతో పాటు.. వైద్య సేవలు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని.. హాస్పిటల్ అభివృద్ధిపైనే జిల్లా అధికారులతో శనివారం సమావేశం అవుతున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.



# శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శాకంబరీ, మాస శివరాత్రి వేడుకలు

● అమ్మవారికి ఆషాడసారే సమర్పించిన భక్తులు...

**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో ఆషాడ మాస చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరల అలంకరణలో శ్రీ శాఖాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాస త్రయోదశి, మరియు ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి సందర్భంగా తెల్లవారుజామునండి అమ్మవారు స్వామివార్లకు వేద పండితులు విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి అన్నాభిషేక పూజలు నిర్వహించినట్లు దేవస్థాన ఈ.వో షణ్ముగ నటరాజన్ తెలిపారు. అనంతరం భక్తులకు కదంబం ప్రసాదాన్ని అందచేస్తా మన్నారు. వేడుకల్లో భాగంగా లింగాష్టక భక్త బృందం సభ్యులు అమ్మవారికి ఆషాడసారే సమర్పించి, లింగష్టక స్తోత్రం పారాయణం చేశారు. వేడుకల్లో ఈ.వో షణ్ముఖ నటరాజన్, వేద పండితులు లంక గిరిధర్ పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ లోని గ్రామాల అభివృద్ధికి రూ.23 కోట్ల ఎన్నార్జీస్ నిధులు మంజూరు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి.... 23 కోట్ల ఎన్నార్జీస్ నిధులు మంజూరైనట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నిధుల సద్వినియోగంపై ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ప్రాధాన్యత వారీగా గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, మరియు సిసి డ్రైనేజీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అంచనాలు రూపొందించాలని, అధికారులకు ఎమ్మెల్యే రాము ఆదేశించారు. ముఖ్యంగా ముంపు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే రాము అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ సమస్యల తీవ్రత ఉన్న గ్రామాల్లో ఎన్నార్జీస్ నిధులు వినియోగిస్తామన్నారు. కొన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధిక నిధులు కావలసిన దృష్ట్యా.... త్వరలో వచ్చే 15వ ఆర్థిక సంఘం నిదులతో వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు. డ్రైనేజీలను నిర్మించే అవకాశం లేనిచోట కచ్చితంగా కచ్చా డ్రైన్ తవ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాస్, గుడివాడ రూరల్, నందివాడ మండల పార్టీ అధ్యక్షులు వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, ఉపాధి హామీ పథకం ఏ.పి.ఓ దేవానంద రాజు, ఏ.ఈ.బి.ర్ రాధాకృష్ణ, పంచాయతీరాజ్ ఏ.ఈ. సూరిబాబు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

# కరకంబాడి అమరరాజా విద్యాలయంలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

● విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ధ్యేయం






**తిరుపతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కరకంబాడి అమరరాజా విద్యాలయంలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు 2024-25 వ సంవత్సరానికి గాను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవ ప్రియ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందితే దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలుగుతారని చెప్పారు. ఇదే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని అమరరాజా విద్యాలయం మొదటి నుంచి చక్కటి ప్రణాళికతో ముందుకెళ్తోందని గుర్తుచేశారు. ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు వినియోగం పట్ల విద్యార్థులకు అవగాహన వస్తే పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటౌతుందన్నారు. ఈ ఎన్నికలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడివాడ పట్టణం లో తల్లి పాల వారోత్సవాలు..



**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలోని నాగవరప్పాడు 5 అండ్ 6 మరియు 13వ వార్డు -1 అంగన్ వాడీ సెంటర్ల నుందు తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏ.సి.డి.పి.ఓ ఎం. పద్మావతి, వార్డు ఇంఛార్జి కె. నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి, బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ -ఏపిపి లో ఫేస్ -1 లో భాగంగా టి.హెచ్.ఆర్. పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు మరియు ఎంఎస్‌కె లు కూడా పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన శాకంబరీ ఉత్సవాలు

● ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రావణమాసం..



**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పట్టణం నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకంబరీ దేవి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరల అలంకరణ లో.. శ్రీ శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాడ మాస చివరి శుక్రవారం పురస్కరించుకొని దేవస్థానంలో శాకాంబరి ఉత్సవాలు నిర్వహించినట్లు పునీత్ శర్మ తెలియజేశారు. ఈనెల ఐదో తేదీ నుండి దేవస్థానంలో శ్రావణ మాస పూజలు శాస్త్రోక్తంగా ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. శ్రీ శాకంబరీ దేవి వేడుకల్లో దేవస్థాన ఈ.వో గంగు శిరీష, దేవదాయ శాఖ ఉద్యోగి గంట కోటేశ్వరరావు, భక్తులు గోడబల్ల హరిబాబు, మాదే అప్పారావు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల పేర్లు టిడ్కో కాలనీ బోర్డ్ లో ప్రదర్శించాలి



**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మునిసిపల్ అధికారులు 8900 లభిదారులు పేర్లు టిడ్కో కాలనీ లో బోర్డ్ లో పెట్టాలని కోరుతూ టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వై ఎస్.ఆర్ బొమ్మ ఎదురుగా గల సి బ్లాక్స్ సందులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారి నప్పుడల్లా లబ్ధిదారుల జీవితాలతో చేలగటం ఆడుతున్నారని.. ఇప్పుడు కొత్తగా వచ్చిన టి.డి.పి ప్రభుత్వం మళ్ళీ 500 పేర్లు తొలగించి కొత్తవి చేర్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. టిడ్కో కాలనీ ఉపాధ్యక్షులు ఎమ్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికైన లభిదారుల లిస్టులను కూడా సమాచార చట్టం క్రింద ఇవ్వమని మునిసిపల్ అధికారులు చెప్పటం సరైన చర్య కాదనీ.. లబ్ధిదారుల్లో తమ పేర్లు ఉన్నాయా లేవో అనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని వెంటనే లిస్టులు బయట పెట్టక పోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంకినేని రంగారావు, సహాయ కార్యదర్శి చిన్నములు, ఉపాధ్యక్షులు చాన్ తదితరులు మాట్లాడుతూ తాగునీటి సరఫరా ఇతర సమస్యలపై చర్చించారు.

# బాధ్యత అంటే ఇదే కదా...!

● పెన్షన్ పంపిణీలో ఔదార్యం చాటుకున్న డిజిటల్ అసిస్టెంట్ చందా శ్రీనివాసరావు



**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ విషయంలో గ్రామ సచివాలయ సిబ్బంది ఎవరికివారు తమ బాధ్యతల ను సక్రమంగా నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.అనారోగ్యం రీత్యా విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రులలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న పెన్షన్ లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శుల సూచనలు మేరకు గ్రామ సచివాలయం సిబ్బంది స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్నారు.విధి నిర్వహణ లో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న సచివాలయం సిబ్బంది ప్రజలచే ప్రశంసలు అందుకుంటున్నారు.ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలంలోని కట్టుబడిపాలెం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న చందా శ్రీనివాసరావు ఆ గ్రామ పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి ఐ.రామచంద్రరావు సూచనల మేరకు విజయవాడలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన గంజిబోయిన శ్రీనివాసరావు కు పెన్షన్ అందజేసి తన ఔదార్యం చాటుకున్నాడు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ఐ లవ్ గుడివాడ కార్యక్రమం




**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** శుక్రవారం మధ్యాహ్నం స్థానిక 6వ వార్డు నందు రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యం లో 'ఐ లవ్ గుడివాడ' కార్యక్రమంలో భాగంగా క్లీన్ & గ్రీన్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు ఎన్టీఆర్ కాలనీ లోని మెయిన్ రోడ్డు, స్మశానం రోడ్డు మరియు అంతర్గత రోడ్లలలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి గుడివాడ రోటరీ సభ్యులు పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు తొలగించుట, డ్రైన్లు పూడిక తీయుట, ఖాళీ స్థలములలో పారవేసిన చెత్తను తొలగించుట మొదలైన శానిటేషన్ పనులు చేపట్టడమైనది. అలాగే అక్కడి ప్రజలకు, చెత్త నిర్వహణపై పలు సూచనలు చేస్తూ వారిని డస్ట్ బిన్ లోనే చెత్త వేసే విధంగా ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్ళడం జరిగింది. రోటరీ అధ్యక్ష కార్యదర్సులైన టి.ఎన్. రాజశేఖర్, జి.కిరణ్ బాబు ల ఆధ్వర్యంలో సభ్యులు ఘుమారు 10 మంది ఐ లవ్ గుడివాడ ప్లకార్డులు, బ్యానర్లతో ఊరేగింపుగా ఎన్టీఆర్ కాలనీ వీధుల్లో ర్యాలీ నిర్వహించి, వార్డు ప్రజలకు క్లీన్ & గ్రీన్, ఐ లవ్ గుడివాడ, పచ్చదనం-మొక్కలు నాటడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు ఎ. సుబ్రహ్మణ్యేశ్వర రావు వై. రెడ్డియ్య చౌదరి, ముళ్ళపూడి రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి. నరేష్, వార్డు సచివాలయ సెక్రటరీ విజయలక్ష్మి మరియు వార్డు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయడం హర్షణీయం



**కంకిపాడు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో సానుకూలంగా తీర్పురావడం హర్షించదగ్గ పరిణామం అని ఎస్సీ ఎస్టీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఎల్. ప్రతాప్ అన్నారు. మండలంలోని కోలవెన్ను దళితవాడలో బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్స్ పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితం వలన వెనకబడిన మాదిగ సామాజిక వర్గానికి న్యాయం జరిగిందన్నారు. మాదిగ సామాజిక వర్గం నాయకుడు మందకృష్ణ మాదిగ కు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ బబ్లు, ఎం మోజెష్, ఎం మనోజ్, పి రమేష్, ఎన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూరో మార్ఫిక్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ లతోనే ఉజ్వల భవిష్యత్తు



**తిరుపతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తిరుపతి-కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగము మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెర్బ్ సంస్థ సౌజన్యంతో రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభించారు.ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ వి.ఎల్.ఎస్ఐ చీప్ డిజైన్ న్యూరో మార్ఫిక్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ అనే అంశంలో డి.ఎస్.టి సెర్బ్ జాతీయ సంస్థ ఆర్థిక ప్రోత్సాహకాలతో రెండు రోజుల జాతీయ సదస్సును ఆయా రంగాలలో నిపుణులైన పరిశ్రమలకు చెందిన నిష్ణాతులైన వారిచే శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కేంబ్రియన్ కన్సల్టెన్సీ సెంటర్ మరియు ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సిరిల్ ప్రసన్న రాజ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, ఎస్ వి ఈ సి ప్రిన్సిపల్ డాక్టర్ సి. చంద్రశేఖర్, సదస్సు కన్వీనర్ డాక్టర్ జి.చంద్రయ్య, సహ కన్వీనర్ డాక్టర్ పి .సురేష్ బాబు, విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులరెడ్డి లు జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సిరిల్ ప్రసన్న రాజ్ మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ కు రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉందని, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఈ అంశంలో నైపుణ్యత సాధించడంతో ఎంతో ప్రయోజనం ఉంటుందని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ న్యూరో మార్ఫిక్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ , చిప్ డిజైన్లలో ఎన్నో కొత్త అవకాశాలు సృష్టిస్తుందని ,నూతన సాంకేతిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవడం వల్ల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను, అధ్యాపకులను కోరారు. ఈ సదస్సుకు ఆర్థిక ప్రోత్సాహం అందించిన డి.ఎస్.టి సెర్బ్, సహకరించినందుకు ప్రిన్సిపల్ కి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సుకు సుమారు వందమంది విద్యార్థులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు నమోదు చేసుకొని పాల్గొన్నారు.




శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో సీనియర్ సభ్యులు పూర్వాధ్యక్షులు జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ ఆర్ మురళీధర్ రావు గారి తనయుడు చిరంజీవి సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ప్రణవశంలో ఉన్న గాయత్రీ గోశాల ఆవులకు బలపాలు కట్టలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రెటరీ అన్నే నవీన్, జిల్లా జోన్ సెక్రెటరీ మల్లంపల్లి వెంకటరావు, జిల్లా నాయకులు రామదేని వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :

# పంట కాలవ పనులను పరిశీలించిన సర్పంచ్..



**కోడూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో 8 వ నెంబర్ పంట కాలువ మైనర్ రిపేర్లు వున్న తూములు ఉన్నచోట మట్టి పూడికతీత, గుర్రపుడెక్క నాచు తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. జరుగుతున్న పనుల ను గ్రామ సర్పంచి యర్రంశెట్టి శ్రీ దుర్గా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, జనసేన నాయకులు య ర్రం శెట్టి దామోదర్ రావు, కడవకొల్లు శ్రీహరి, నిడదవోలు వెంకటేశ్వరరావు, కడవకొల్లు బాలకృష్ణ, చింతా పాండురంగారావు, కంచర్లపల్లి నాంచారయ్య, నందూరి హరే రామ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188